జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 127 | హైదరాబాద్, జులై 21 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

మూడు ప్రధాన పార్టీలు..

# వ్యూహ, ప్రతివ్యూహాలు

## ఓబీసీల ఓట్ల వేటకు కాంగ్రెస్, బీఆర్ఎస్ యాక్షన్ ప్లాన్ రెడీ



హైదరాబాద్: మూడు ప్రధాన పార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ తాము గత తొమ్మిదిన్నరేళ్ళలో చేపట్టిన పథకాలను, చేసిన అభివృద్ధిని చూపుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తోంది. విపక్ష కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు యథాశక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ నేతల పాదయాత్రలు కొనసాగాయి. ఆ తర్వాత ఆపరేషన్ ఆకర్ష మీద ఫోకస్ చేశారు. కర్నాటక ఎన్నికల ఫలితాల కారణంగా తెలంగాణ కాంగ్రెస్‌లోకి ఇతర పార్టీల నేతల చేరడం ఊపందుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండైన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరు నెలల ఊగిసలాట తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పలు జిల్లాల్లో చిన్నా, చితకా నేతలు కూడా ఇపుడు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. చేరికల విషయంలో ప్రత్యేకంగా ఓ మాజీ మంత్రి స్థాయి నాయకుడిని ఇంఛార్జిగా నియమించుకున్న భారతీయ జనతా పార్టీ మాత్రం ఓ మోస్తరు చేరికలను కూడా సాధించలేకపోయిందనే చెప్పాలి. గతంలో వున్న ఊపును చూసి బీజేపీలో చేరిన వారిలో ఎక్కువ మందిపుడు ఆ పార్టీని వీడే ఆలోచనలు చేస్తున్నట్లు కథనాలు జోరందుకున్నాయి. కొత్త చేరికల మాటేమిటో కానీ ఉన్న వారిని కాపాడుకోవడం ఇపుడు ఈటల రాజేందర్ భుజస్కంధాలపై పెను భారంగా మారుతోంది. మరోవైపు చాన్నాళ్ళుగా సస్పెన్షన్ ఎత్తివేత గురించి ఎదురు చూస్తున్న హార్డ్ కోర్ హిందుత్వవాది ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా వినుగు చెందినట్లు కనిపిస్తోంది. (మిగతా 2లో..)

# పెరుగుతోన్న గోదారి నీటి మట్టం..

## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక..

## ముంపు గ్రామాల ప్రజల ఆందోళన



భద్రాచలం: తెలుగు రాష్ట్రాలతో పాటు, ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరి నదికి భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో వరద గుప్పిట్లో భద్రాచలం చిక్కుకుంది. మళ్ళీ గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అలెర్ట్ గా ఉండాలని హెచ్చరించారు. గోదారికి వరద పెరుగుతున్న నేపథ్యంలో..ముంపు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అవును గోదావరమ్మ క్రమంగా ఉగ్రరూపం దాల్చుతోంది.. భద్రాచలం వద్ద గోదావరి కి భారీగా వరద నీరు చేరుతోంది.. దీంతో నీటిమట్టం 43 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. గోదావరి నుండి 9 లక్షల 32 వేల 228 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు జిల్లా కలెక్టర్ ప్రియాంక. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.రామాలయం చుట్టూ వరద నీరు చేరింది. కరకట్ట స్లుయూజ్ నుంచి వరద నీరు వస్తోంది. అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్ లోకి వరద నీరు చేరి మునిగి పోయాయి. భారీ మోటార్లు ఏర్పాటు చేసి..నీటిని తోడుతున్నామని చెబుతున్నారు. అయితే అన్ని మోటార్లు సరిగా పని చేయడం లేదని..అధికారుల నిర్లక్ష్యముతో..వరద నీరు వస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంట గంటకు గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది జూలై లో వచ్చిన వరదలకు వంద గ్రామాలు ముంపు కి గురయ్యాయి. వేలాది మంది కట్టు బట్టలతో నిరాశ్రయిలయ్యారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీలో

# నేడు, రేపు పాఠశాలలకు సెలవులు..!



హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. శుక్ర, శనివారాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది. ప్రైవేటు విద్యా సంస్థలను సైతం మూసివేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని శుక్ర, శనివారాలు ప్రభుత్వం సెలవులు ఇచ్చిన విషయం తెలిసిందే.

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు..

ఎడతెగని వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు శుక్ర, శనివారాలు సీఎం కేసీఆర్ సెలవులు ప్రకటించారు. రానున్న రెండు రోజులు కూడా భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రైవేటు కార్యాలయాలు కూడా సెలవులు ప్రకటించాలని సీఎం కేసీఆర్ సూచించారు.

## టీఎస్పీఎస్సీ తాజా ప్రకటన..!

### రద్దైన పరీక్షలకు కొత్త షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2023లో జరగనున్న వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షల కోసం కొత్త పరీక్ష తేదీలను విడుదల చేసింది. గతంలో పేపర్ లీక్ కారణంతో గత మార్చి 5న పరీక్షలు రద్దైన నేపథ్యంలో టీఎస్పీఎస్సీ తాజా ప్రకటన విడుదల చేసింది. ఇంతకుముందు వాయిదా వేసిన వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షల కోసం TSPSC ఇప్పుడు కొత్త పరీక్ష తేదీలను విడుదల చేసింది. ఇందులో భాగంగా ఏఈ తో పాటు మున్సిపల్ ఏఈ, అలాగే.. టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ అధికారి పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. టీఎస్పీ ఎస్సీ. అక్టోబర్ 28,19న సివిల్ ఇంజినీరింగ్ పరీక్ష, 20న మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పరీక్ష జరగనున్నట్టు టీఎస్పీఎస్సీ ప్రకటించింది.

# మణిపూర్ ఘటన అమానవీయం : ప్రధాని



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. మొదటిసారిగా మణిపూర్ ఘటనపై ప్రధాని స్పందించారు. ఆ ఘటన భాధాకరమని, సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. ఇటువంటి అమానవీయ ఘటనకు పాల్పడిన నిందితులను ఉపేక్షించే పరిస్థితి లేదని అన్నారు. మణిపూర్ రేపిస్టులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని మండిపడ్డారు. మహిళల గౌరవాన్ని కాపాడాలని అన్నారు. మణిపూర్‌లో దురాగతాలను కట్టడిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో రాజీపడొద్దని అన్నారు. సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని అన్నారు. అన్ని అంశాలపై పార్లమెంటులో చర్చ జరగాలని అన్నారు.మొయితీ, కుకీ కమ్యూనిటీల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో దారుణం జరిగింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్త మౌతోంది.

# మహారాష్ట్రలో విరిగిపడిన కొండచరియలు..

## 13 మంది మృతి, శిథిలాల కింద వందలాది మంది



ముంబై: కురుస్తున్న భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి . ఈ సంఘటనలో 13 మంది మరణించారు. సుమారు 48 కుటుంబాలకు చెందిన వందలాది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. మహారాష్ట్రలోని రాయ్‌గడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం తెల్లవారుజామున ఇర్షల్వాడి గ్రామంలో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇళ్లలో నిద్రిస్తున్న వారిలో 12 మంది చనిపోయారు. మరికొందరు గాయపడ్డారు. సుమారు 48 కుటుంబాలు నివసిస్తున్న ఇండ్లు కూలిపోయాయి. శిథిలాల నుంచి 12 మృతదేహాలను వెలికి తీశారు. రెస్క్యూకు చెందిన ఒక వ్యక్తి గుండెపోటుతో మరణించాడు. సుమారు వందల మంది శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. కాగా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల నుంచి 22 మందిని రక్షించారు. సీఎం ఏక్‌నాథ్ షిండే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ చర్యలను పర్యవేక్షించారు. మరణించిన బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి అయ్యే వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు.



# అధికార దుర్వినియోగం చేస్తున్న సీఎం కేసీఆర్

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్టుపై మగ్గుమన్న బిజెపి శ్రేణులు**

**బీజాపూర్ జాతీయ రహదారిపై కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం**





చేవెళ్ల జులై 20, (ప్రజాపాలన ):కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించే కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో అక్రమంగా అడ్డుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్విని చేస్తుందని, బిజెపి మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి అన్నారు.ు గురువారం చేవెళ్ల మండలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ని అక్రమ అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టేస్తామని చెప్పి 9 సంవత్సరాలు నడుస్తున్న సీఎం కేసీఆర్ కాలయాపన చేస్తున్నారని,అన్నారు.పేద ప్రజల పక్షాన టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని,పేదల ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, చాలు చాలని డబుల్ బెడ్లను నిర్మించి ఎలక్షన్ టైం లో పంపిణీ చేస్తామని ఆశ చూపించడం తప్ప చేసింది ఏం లేదని మండిపడ్డారు. పేదల పక్షాన ప్రశ్నించే వారిని అక్రమ అరెస్టు్ను తప్పు పట్టారు. రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా నాయకులు శ్రీనివాస్, కుంచ శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, శేర్వ లింగం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మధుకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బీజేవైఎం కృష్ణమోహన్, ఐటి సెల్ మండల అధ్యక్షులు అభిషేక్ రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అభిలాష్ బాబు, బీజేవైఎం నాయకులు జై సింహారెడ్డి, విష్ణువర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**




ఆసిఫాబాద్ జిల్లా జూలై 20 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్దేశించిన అరుణ లక్ష్యాలను సాధించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, జిల్లాలో పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా మంజూరు చేయవలసిన అనుమతులు నిర్దేశిత గడువులోగా జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి ఫ్రైడ్ ద్వారా టి.ఎస్.పి. విభాగంలో రూ 4 లక్షల 8 వేలు మంజూరు చేయడం జరిగిందని, సాయి వినూత్న పరిశ్రమకు 350 టన్నుల బొగ్గు కొరకు దరఖాస్తును సంబంధిత కమిషనర్ కార్యాలయానికి పంపించేందుకు అంగీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రఘు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు అధికారులు.

# నూతన పథకానికి శ్రీకారం చుట్టిన ఇండియన్ రైల్వే...

**ఇకనుండి చిన్న స్టేషన్ల ను పెద్ద స్టేషన్ల తో అనుసంధానం...**

**ప్రయాణికులకు సులభంగా చిన్న స్టేషన్లకు టికెట్లు బుక్ చేసుకునే సౌకర్యం...**




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):చిన్న స్టేషన్ల ను పెద్ద స్టేషన్ల తో అనుసంధానించే వినూత్న విధానానికి భారతీయ రైల్వే శ్రీకారం చుట్టింది.ప్రయాణీకుల సౌకర్యార్థం స్టేషన్ పేరుప్రసిద్ధ ప్రాంతాలు/నగరాలతో చిన్న స్టేషన్‌లను గుర్తించడం ఇకనుండి సులభంగా మారనుంది.రైల్వే స్టేషన్‌ను మాత్రమే కాకుండా ప్రయాణాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు సరైన స్థలాన్ని కూడా అడుగుతుండడంతో ఇకనుండి చిన్న స్టేషన్‌లు ప్రముఖ నగరాలు/ ప్రాంతాలతో అనుసంధానించబడడం వలన తేలికగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఉదాహరణగా సారనాథ్ వంటి ప్రాంతాలు బనారస్‌తో అనుసంధానించబడ్డాయి,సబర్మతి అహ్మదాబాద్‌తో, పన్వేల్‌ని ముంబైతో ముడిపెట్టారు.ఈ కొత్త విధానం ప్రయాణానికి మెరుగైన ప్రణాళిక,వ్యక్తిగతీకరించిన ప్రయాణీకులను అందిస్తుంది. ఇలా అనుసంధానం చేయడం వల్ల ఇకపై వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో టికెట్ బుకింగ్ సులభం కానుంది. పర్యాటకుల కోసం, స్టేషన్ల శోధన సౌలభ్యంరైల్వే స్టేషన్లను అనుసంధానించడానికి ఉపగ్రహ నగరాన్ని అనుసంధానించడం–ఉదా. నోయిడా నుండి న్యూఢిల్లీ 175 ప్రసిద్ధ నగరాలను /ప్రాంతాలను ఈ విధానం ద్వారా మ్యాప్ చేయబడింది.ఈ సదుపాయం నేటి నుండి అందుబాటులో ఉంటుంది.

**అనుసంధానం వల్ల కలిగే లాభాలు :**

ప్రయాణీకుల సౌలభ్యం కోసం, జనాదరణ పొందిన చిన్న స్టేషన్‌ల గుర్తించి వాటిని దగ్గర లోని పెద్ద ప్రాంతాలు/నగరాలు, భారతీయ రైల్వేలు పాపులర్ ఏరియాను అనుసంధానించేదే ఈ వినూత్న విధానం ముఖ్య ఉద్దేశ్యం.స్టేషన్ పేరుతో ఈ కొత్త విధానం ప్రయాణానికి మెరుగైన ప్రణాళికను అందిస్తుంది.వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో టిక్కెట్ బుకింగ్‌లో స్టేషన్ శోధన సులభతరం అవుతుంది కాబట్టి బుకింగ్ విషయం లో పర్యాటకులను కూడా ఈ విధానం సులభతరం చేస్తుంది. అలాగే, మెరుగైన కనెక్టివిటీ ప్రయాణీకులకు అందుబాటులో ఉంది. ఈ సదుపాయం నేటి నుండి అందుబాటులోకి రానుంది.నోయిడా నుండి న్యూఢిల్లీ. కొన్నిసార్లు, స్థానిక/ప్రసిద్ధ పేర్లు గల స్టేషన్లు, పెద్ద రైల్వే స్టేషన్ నుండి భిన్నంగా ఉంటాయి.ప్రయాణ ప్రణాళిక సమయంలో గందరగోళానికి దారితీసే పేర్లు కాబట్టి లింక్ చేయడంలో గందరగోళాన్ని ఈ విధానం తొలగిస్తుంది.లక్ష్యాన్ని సాధించడానికి, సాంకేతికతలో అప్లికేషన్ లో, యాప్ లో మార్పులు చేయబడగా 175ప్రముఖ నగరాలు /ప్రాంతాలు 725 స్టేషన్‌లతో అనుసంధానించబడ్డాయి. ఇ–టికెట్ బుకింగ్ వెబ్‌సైట్ యొక్క జర్నీ ప్లానర్ స్టేషన్ శోధనలో ఈ నూతన విధానం వల్ల లబ్ది చేకూరనుంది. టికెట్ యొక్క జర్నీ ప్లానర్, ఎలక్ట్రానిక్ రిజర్వేషన్ స్లిప్‌లో ఏ స్టేషన్ల తో అనుసంధానం చేయబడిందో చూపించబడుతుంది.

ప్రయాణికులకు ప్రయోజనాలు:

రైలు ప్రయాణ ప్రణాళికలో ప్రయాణీకులకు మెరుగైన వ్యక్తిగతీకరించిన అనుభవం, పర్యాటక సౌకర్యం,పర్యాటకులకు స్టేషన్ శోధన సౌలభ్యం,పర్యాటక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు ఉదా., కాశీ, ఖటు శ్యామ్, బద్రీనాథ్, కేదార్నాథ్,వైష్ణోదేవి మొదలైనవి సమీప స్టేషన్‌కు మ్యాప్ చేయబడ్డాయి.మెరుగైన కనెక్టివిటీ,ఉపగ్రహ నగరాన్ని అనుసంధానించే రైల్వే స్టేషన్లకు లింక్ చేయడం – ఉదా., నోయిడా నుండి న్యూఢిల్లీ పౌరులకు ప్రాంతీయ ప్రాముఖ్యత : రైల్వేతో అనుబంధించబడిన ప్రసిద్ధ నగరం పేరు స్టేషన్ పౌరులకు ప్రాంతీయ ప్రాముఖ్యతను,యాజమాన్యం యొక్క భావాన్ని తెలియజేస్తుంది.

# డా. రాఘవేందర్ మృతి పట్ల తీవ్ర సంతాపం: బిఎస్ రాములు



హైదరాబాద్: జులై 19 న బుధవారం రాత్రి తుది శ్వాస విడిచిన డాక్టర్ గూడూరి రాఘవేందర్ గారు సహృదయుడు . మంచి మనిషి. డెంటల్ డాక్టర్ గా జగిత్యాల లో సుప్రసిద్ధులు .ప్రభుత్వ దవాఖాన లో పని చేసి రిటైరయ్యారు. వారి విద్యార్థి దశలో 1955 –70 మధ్య పలు కథలు , వ్యాసాలు కొన్ని నవలలు రాసారు. సుప్రసిద్ధ రచయిత గూడూరి సీతారాం గారికి సొంత తమ్ముడు. వీరిద్దరికి డాక్టర్ సి నారాయణ రెడ్డి గారు, ఆనాటి తెలంగాణ రచయితల సంఘం దాశరథి సోదరులు స్ఫూర్తి. రాఘవేందర్ గారు. గత కొంత కాలం గా అస్వస్థతతో ఉన్నారు. వారు మంచి సాహితీ వేత్త . వారి సహచరి హరిమతిగారు స్త్రీల సమస్యలపై చైతన్య వంతమైన కార్యకర్త. వారి పిల్లలకు ఋతువుల పేర్లను హేమంత్, గ్రీష్మ , శిశిర్ వంటి పెట్టడంలో వారి సాహిత్య పిపాస అర్థం అవుతుంది. వారి కథలు సేకరించి ఈ మధ్యే పుస్తకం వెలువరించారు. వారి కొడుకు డాక్టర్ గూడూరి హేమంత్ జగిత్యాల లో ప్రముఖ వైద్యులలో ఒకరు. వారి కుటుంబానికి తీవ్ర సంతాపం . గూడూరి సీతారాం, గూడూరి రాఘవేందర్ గార్ల పేరిట తెలంగాణ కథకులకు ఏటా పురస్కారం అందించే విధంగా తెలంగాణ సారస్వత పరిషత్ లో శాశ్వత నిధి ఏర్పాటు చేసి వారి స్ఫూర్తిని యువ తరానికి అందించడం అవసరం. కుటుంబ సభ్యులు ఇందుకు పూనుకోవాలి అని వారి నివాళి అర్పిస్తూ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. బి ఎస్ రాములుసామాజిక తత్వవేత్త తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్.

# కెసిఆర్ ఇచ్చిన 24 గంటల విద్యుత్ వల్లే రైతులు విస్తారంగా పంటలు పండిస్తున్నారు

**మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు**



బోనకల్ జులై 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల" రైతు వేదికలో గురువారం మండల బిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మధిర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బంధం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా ఎంపీ నామ నాగేశ్వరరావు సిఫార్సుతో జడ్పీ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు కేవలం 3గంటల విద్యుత్ ఇవ్వాలి అని చేసిన వ్యాఖ్యల పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారు. కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటని ఎద్దేవ చేశారు.వ్యవసాయంకు కావాల్సిన ప్రధానమైనది విద్యుత్ అని, రైతులకు నేడు కేసీఅర్ 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్లే పంటలు విస్తారంగా పండుతున్నాయన్నారు.నాడు రైతులు తమ మోటార్లకు ఆటో స్టార్టర్లకు పెట్టుకునే దుస్థితి.. ఎప్పుడూ కరెంట్ వచ్చేదో.. పోయేదో తెలియదు.. ఒకేసారి అన్ని మోటార్లు స్టార్ట్ అయ్యే సరికి మోటార్లు కాలిపోయేవని,కేసీఅర్ వచ్చాక ఆ దుస్థితి ఉండొద్దు అని రైతులకు 24గంటలు ఉచితంగా ఇచ్చామన్నారు.7800 మెగా వాట్స్ గా ఉన్న విద్యుత్ సామర్థ్యం నేడు దాన్ని 18వేల మెగా వాట్స్ కు తీసుకొచ్చారని, రెప్పపాటు కరెంట్ పోకుండా రైతులకు నిర్విరామంగా విద్యుత్ అందిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అనేక నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మించేందుకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని,రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే మీ పార్టీ కండువా కప్పుకుంట అని అప్పటి ప్రతిపక్ష నేత జానారెడ్డి అసెంబ్లీ సభలో కేసీఅర్ కి సవాల్ విసిరారని, రైతుల కోసం దాన్ని సవాల్ గా తీసుకున్న కేసీఅర్ కేవలం 3నెలల వ్యవధిలోనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నేడు దాదాపు 30 లక్షల బోర్లు నడుస్తున్నాయని, వాటిపై వ్యవసాయం చేస్తున్న రైతులు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు రైతు బిడ్డలం అన్న ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని, మిమ్మలని చూస్తే వ్యవసాయం చేసే ఎడ్లు కూడా బెదిరిపోతున్నాయని, కేవలం తమ స్వార్థం కోసమే రైతులను వాడుకుంటున్నారని విమర్శించారు.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో అరకొరగా నాణ్యమైన విద్యుత్ ఇవ్వలేదన్నారు.నేడు రేవంత్ రెడ్డి నేడు నిస్సిగ్గుగా అసలు ఉచిత విద్యుత్ ఇవ్వొద్దు అని మాట్లాడుతున్నారని, చంద్రబాబు ఏజెంట్ గా కాంగ్రెస్ పార్టీ ని నడిపిస్తున్నారని తెలియజేశారు.రైతాంగానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని, ఉచితాలు ఇవ్వొద్దు అని రేవంత్ రెడ్డి అనడం సిగ్గుచేటు అన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం నిలబడవని,పూర్వీకులు ఈ మాట ఊరకే అనలేదు.. రేవంత్ లాంటి వాళ్ళను ఉద్దేశించే అన్నారన్నారు.వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఅర్ పాలనను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ విమర్శలకు దిగిందన్నారు.మనం రైతుల కోసం ఎం చేస్తున్నాం అన్న విషయం ప్రతిదీ రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మండల రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్ , మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు , మాజీ జడ్పిటిసి బానోత్ కొండ , ముష్టికుంట్ల గ్రామ కో ఆర్డినేటర్ పండగ సీతారాములు , మండలం కార్మిక శాఖ అధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు ,మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, మండల యూత్ అధ్యక్షుడు షేక్ నజీర్ ,మండల రైతు సంఘం నాయకులు చెల్ది ప్రసాద్ , జిల్లా రజక సంఘం అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మం, చిరునోమల ,చొప్పకట్లపాలెం గ్రామ కోఆర్డినేటర్లు, మూడు గ్రామాల టిఆర్ఎస్ అధ్యక్షులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు ప్రధాన పార్టీలు.. వ్యూహ, ప్రతివ్యూహాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఇటీవల ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీశ్ రావును కల్వడంతో రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్న కథనాలు మొదలయ్యాయి. వెంటనే స్పందించిన ఈటల రాజేందర్.. రాజాసింగ్ ఇంటికి మరీ బుజ్జగించారు. ఈ సందర్భంగా రాజాసింగ్‌ను గోషామహల్ నియోజకవర్గాన్ని వదిలేసి.. జహీరాబాద్ ఎంపీగా బరిలోకి దిగాలన్న ప్రతిపాదనకు అంగీకరిస్తే సస్పెన్షన్ ఎత్తివేతకు తాను చొరవ తీసుకుంటానని రాజేందర్ చెప్పినట్లు వార్తలొచ్చాయి. ఈటల ప్రతిపాదనపై రాజాసింగ్ ఎలా స్పందించారన్నది పక్కన పెడితే ప్రస్తుతానికి బీజేపీలోకి చేరే కొత్త నాయకులు కనిపించడం అటుంచి.. ఉన్న నాయకులను కాపాడుకోవడం ఇపుడు కమలనాథులకు గగనమైపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలో పార్టీలో ఊపు తెచ్చేందుకు, శ్రేణులను పోరాటానికి సమాయత్తం చేసేందుకు టీ.బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యూహరచన చేసినట్లున్నారు. అందుకే అటు పార్లమెంటు సమావేశాల ప్రారంభం రోజైనా పట్టించుకోకుండా హైదరాబాద్ సిటీలోనే వుండి కేసీఆర్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళపై ప్రభుత్వాధినేతలు చెబుతున్నదానికి వాస్తవ పరిస్థితికి పొంతన లేదని నిరూపించేందుకు చలో బాట సింగారం కార్యక్రమానికి పిలుపునిచ్చారు కిషన్ రెడ్డి. కిషన్ రెడ్డితోపాటు బాట సింగారానికి బయలు దేరిన బీజేపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి రోడ్డుపైనే బైఠాయించి.. తానేమైనా నేరస్థున్నా? లేక టెర్రరిస్టునా అంటూ పోలీసులపై హూంకరించారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బాట సింగారం బయలుదేరినా వారిని కూడా పోలీసులు నిలువరించారు. కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత స్తబ్ధుగా మారిన బీజేపీ శ్రేణుల్లో మొన్నటి వరంగల్ మోదీ సభ ఇచ్చిన కిక్కు కంటే జులై 20న హైదరాబాద్ వేదికగా కిషన్ రెడ్డి చేసిన పోరాటం ఎక్కువ ఉత్సాహాన్నిచ్చిందని పార్టీ శ్రేణులు చెప్పుకోవడం విశేషం. ఇదే టెంపోని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ముమ్మరం చేయాలని కమలనాథులు భావిస్తున్నారు.ఇక అటు కాంగ్రెస్ నేతల్లోను కదనోత్సాహం రోజురోజుకూ ఇనుమడిస్తోంది. జులై 19న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఇంట్లో సమావేశమైన టీ.కాంగ్రెస్ నేతలు ఎన్నికల దిశగా అనుసరించాల్సిన వ్యూహాన్ని దాదాపు ఖరారు చేశారు. విడతల వారీగా, రాష్ట్ర స్థాయి కీలక నేతలు బస్సు యాత్రలు నిర్వహించాలని తీర్మానించారు. ఈలోగా పార్టీలో చేరేందుకు సిద్ధమైన వారిని చేర్చుకోవడంపై దృష్టి సారించారు. జులై 20 పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఎంపీలు కూడా అయిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఢిల్లీ వెళ్ళారు. నెలాఖరులో ప్రియాంక పర్యటనను ఖరారు చేయడం ఇపుడు ఈ కాంగ్రెస్ బృందం ముందున్న తక్షణ కర్తవ్యమని గాంధీభవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ప్రియాంక సభ ఖరారైతే పార్టీలో చేరే వారి జాబితాకు తుది రూపు నివ్వాలన్నది టీపీసీసీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇదంతా ఇలా కొనసాగుతుండగా ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఓబీసీ నేతలు ప్రత్యేకంగా భేటీలు నిర్వహిస్తూ వుండడం ఆసక్తి రేపుతోంది. కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఇంట్లో కీలక నేతలంతా భేటీ అయిన సందర్భంలోనే అటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతలు వి.హనుమంతరావు సారథ్యంలో భేటీ అయ్యారు. పార్టీలో ఓబీసీలకు ప్రాధాన్యత మరించ పెంచాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జరిగిన ఓబీసీ నాయకుల భేటీలో విహెచ్‌తోపాటు, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ పాల్గొన్నారు. త్వరలోనే బీసీ గర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించామని విహెచ్ వెల్లడించారు. బీసీ గర్జనకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విహెచ్ చేసిన కామెంట్స్ ఆసక్తికరంగా వున్నాయి. " అగ్ర కులాలకే కాదు రిక్షా తొక్కేవాడికి కూడా టాలెంట్ ఉంటుంది.. అగ్రకులాల వాళ్ళు ఓబీసీలను అణగదొక్కుతున్నారు.. రాహుల్ జోడో యాత్రలో అన్ని వర్గాల వారిని కలిశారు.. కొందరు లేస్తే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అంటున్నారు

## “బూరుగుడాలో డ్రైనేజీ యూ టర్న్ ఏర్పాటు చేయాలి”

**ఎంపీపీ తో, గ్రామస్తులు, జిల్లా కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా జులై 20 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామంలో నాలుగు వలసల జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న బీసీ కాలనీలో డ్రైనేజీ, బస్టాండ్ వద్ద యూ టర్న్ ఏర్పాటు చేయాలని ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ గ్రామస్తులు గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి ఏర్పాటులో గ్రామ సమీపంలో రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్న అధికారులు, ఇప్పటివరకు డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఇండ్లలోకి చేరుతుందని, దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే బస్టాండ్ వద్ద యూ టర్న్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుంకరి మంగ పెంటయ్య, ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ బూసి భీమేష్, గ్రామస్తులు వెంకన్న, ప్రకాష్,సదయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ కు షెడ్ మంజూరు చేయాలి

**విశ్వబ్రాహ్మణ నాయకులు ఎమ్మెల్యేకు వినతి**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 20) : జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ సమీపంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు సెడ్ నిర్మించు కోవడానికి నిధులు మంజూరు చేయాలని పట్టణ విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ఐక్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతి పత్రం సమర్పించారు. అలాగే ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కు నిధులు మంజూరు చేయించారని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ కు సెడ్, ప్రహరీ గోడ నిర్మాణం కు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం అధ్యక్ష కార్యదర్శి భాస్కరాచారి, అశోక్ చారి, జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి నల్గొండ శ్రీరాములు చారి, వరప్రసాద్ చారి, జిల్లా నాయకులు శ్రీరామోజు వెంకటయ్య చారి, మండల అధ్యక్షుడు రాధాకృష్ణ చారి,గద్దెల పెల్లి వెంకటయ్య,నల్గొండ తిరుపతి చారి, మోహన్ చారి, మొండయ్య చారి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కొరకు ఈ.వి.ఎం., వి.వి. పాట్ ప్రదర్శన కేంద్రం



**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**

మంచిర్యాల బ్యూరో, జూలై 20, ప్రజాపాలన :ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ.వి.ఎం., వి.వి. పాట్ ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి ఈ.వి.ఎం., వి.వి. పాట్ ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కావడంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈ.వి.ఎం.) వినియోగించే విధంగా తెలుసుకునేందుకు ప్రజల సౌకర్యార్థం ఈ.వి.ఎం., వి.వి. పాట ప్రదర్శన కేంద్రం ప్రారంభించడం జరిగిందని, వివిధ పనుల నిమిత్తం సమీకృత కలెక్టరేట్ వచ్చే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డి.టి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కులం వృత్తి దారులకు ప్రభుత్వం అండగా ఉ ంటుంది: లబ్ధిదారులకు రూ. లక్ష చెక్కులను అందజేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూలై 20, ప్రజాపాలన: కులవృత్తి దారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం సమీకృత జిల్లా సముదాయ కార్యాలయం సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కులవృత్తుల వారికి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 50 మంది బీసీ కులవృత్తి దారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్ష చెక్కులను జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతగా నియోజకవర్గానికి 50 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 14,521 నమోదు చేసుకున్నారని, వారిలో 11,746 లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జిల్లాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, రజక, కుమ్మరి, కమ్మరి, కంసాలి, మేదరి వంటి వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదని, ప్రతీ లబ్ధిదారుడికి సహాయం అందేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం వివి ప్యాడ్ ద్వారా ఓటు హక్కుపై అవగాహన



మధిర జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగించడం ఎలా అనే విషయం మీద ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవిఎం మరియు వివి ప్యాడ్ ద్వారా తాసిల్దార్ మధిర మరియు డిప్యూటీ తాసిల్దార్ తాసిల్దార్ సమక్షం లో మధిర అసెంబ్లీ నియోజక వర్గం పరిధి లో తహసీల్దార్ కార్యాలయం నందు అవగాహన కల్పించడం ఈరోజు నుండి ప్రారంభించడం జరిగినది. 20వ తారీకు నుండి 20.09.2023 వరకు అందుబాటులో ఉంటుంది.సహాయ ఓటరు నమోదు అధికారితహసీల్దార్, తెలిపారు.

## ఈనెల 24న ఇల్లందులో జరిగే ఎంఆర్పీయస్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ నాయకులు కొలికపోగువెంకటేశ్వరరావు అశ్వారావుపేట ప్రజాపాలన న్యూస్ ప్రతినిధి: అశ్వారావుపేట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల ఈనెల 24న కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఎమ్మార్పీఎస్/ ఎంఎస్పి సభలను ఇల్లందులో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ద్వారానే మాదిగలకు మాదిగ ఉ పకులాలకు సమన్యాయం జరుగుతుందని బిజెపి అధికారంలోకి వచ్చాక 100 రోజులలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చాక తొమ్మిది సంవత్సరాలు అయినా వర్గీకరణ చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సభలకు అశ్వారావుపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగ విద్యార్థులు, ఉద్యోగస్తులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎం ఎస్ పి నాయకులు కోలేటి ఫకీరయ్య, కొలికపోగు కాంతారావు, అశోక్ నార్లపాటి సత్యం, నార్లపాటి శరత్, రావూరి వీరయ్య, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## 15వ రోజుకు పంచాయతీ కార్మికుల నిరసన సమ్మె

**కలెక్టరేట్ ఎదుట కార్మికుల వంట వార్పు**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 20 (ప్రజాపాలన,ప్రతినిది) : గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె 15వ రోజుకు చేరుకుంది. గురువారం జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు వంటావార్పు కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాజేందర్, సమ్మయ్య,రాజు నగేష్ మహేష్, సంధ్య, లక్ష్మి, పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్కార్యదర్శి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువత



మంచిర్యాల టౌన్, జులై 20, ప్రజాపాలన : స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు పూర్తిగా తగ్గిపోయి తలస్సేమియా సికిల్ సెల్ పిల్లలు ప్రభుత్వ ఆసుపత్రి గర్భిణీ స్త్రీలు డయాలసిస్ బాదితులకు రక్త నిలువలు లేక ప్రాణాపాయ స్థితిలో అల్లాడుతున్నారని తెలుసుకొని వెంటనే ఎ. ప్రశాంత్ కుమార్ వి. సత్యానారాయణ డి. శ్రవణ్ బి.నందం ఆర్ సాయి క్రిష్ణ లు గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్త నిధి కేంద్రంలో రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి రక్త దాతలకు ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు పూర్తిగా తగ్గి రక్త నిలువలు లేక ప్రాణాపాయ స్థితిలో అల్లాడుతున్నారు అని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు విధ్య సంస్థలు జిల్లా ప్రభుత్వ శాఖలు రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు.

**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

### నోటీస్

విషయం: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 29(1) (ఎ) క్రింద బోర్డు సమావేశం వర్తమానం

యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్‌గా ఎక్స్చేంజికి ఇలా తెలియజేయబడుతుంది. మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం సోమవారం 31 జులై, 2023, మధ్యాహ్నం 2.00 గం.లకు దిగువ వాటిని పరిశీలించేందుకు కంపెనీ నమోదిత కార్యాలయం ప్లాట్ నెం. 31, సాగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లో జరుగుతుంది.

1. 30.06.2023తో అంతమైన మూడు నెలల కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలు పరిశీలించుటకు.
2. 31.3.2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 31వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రకటన, డైరెక్టర్ల నివేదిక మొదలైన వాటిని ఆమోదించి, కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించుటకు తేదీని, ప్రదేశం మరియు సమయాన్ని నిర్ణయించుటకు.
3. ఆర్థిక సంవత్సరం 31.3.2023 కోసం సెక్రటేరియల్ ఆడిట్ రిపోర్టు స్వీకరించుటకు.
4. రాబోవు వార్షిక సర్వసభ్య సమావేశంలో ఇ-ఓటింగ్ నిర్వహించుటకు పరిశీలకుని నియమించుటకు.
5. మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ వెంకట రామ మోహన్ రాజు జంపెన (డిఐఎన్ 00060800)ను 29 ఫిబ్రవరి, 2024 నుంచి తిరిగి నియమించుటకు.
6. 30.06.2023తో ముగిసిన మూడు నెలల కాలానికి పరిమిత సమీక్షా నివేదిక.
7. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున
సం/-
వెంకట రామ మోహన్ రాజు జంపెన
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది : 19-07-2023

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 21, జులై 2023

# సుజల స్రవంతిపై కలలు కరిగిపోతున్నాయ్

కోటిఆశలు రేకెత్తించిన సుజల స్రవంతి పథకం వల్ల సాగు అవసరాల మాట అటుంచితే కనీసం ఉత్తరాంధ్ర ప్రజల గొంతైనా తడుస్తుందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఈ పథకం కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలవరం డ్యాం ఎత్తును తగ్గిస్తూ చేసిన ప్రకటన, తదనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిధుల కేటాయింపు, విడుదల వివరాలు తీవ్ర నిరాశ కలిగించేవిగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర ఆశలు తీర్చే సుజల స్రవంతి పథకానికి పోలవరమే ఆధారం. అయితే, పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదింపునకు ప్రభుత్వం చేసిన సరికొత్త ప్రతిపాదన ఈ పథకం ఆశలపై నీళ్లు చల్లేదిగా ఉంది. పోలవరం డ్యాం ఎత్తును ఇటీవల 41.15 మీటర్ల ఎత్తుకు కుదించిన రాష్ట్ర ప్రభుత్వం, జనాన్ని బుజ్జగించేందుకు ఇది 'తొలి దశ' మాత్రమే అని నమ్మించడానికి ప్రయత్నించినప్పటికీ ప్రజలు నమ్మడం లేదు. డీపీఆర్‌లో పేర్కొన్న అంశాలకు వ్యతిరేకంగా ప్రాజెక్టు ఎత్తుకు సంబంధించి ఏమాత్రం మార్పులు చేర్పులు చేసినా, అది కచ్చితంగా తమను అన్యాయం చేయడమే అని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు. ఎప్పుడెప్పుడు ప్రాజెక్టు పూర్తవుతుందా, ఎప్పుడు తమ అవసరాలు తీరతాయా అని ఎదురుచూస్తున్న రైతులు, సామాన్య ప్రజలు డ్యాం ఎత్తు తగ్గింపు ప్రతిపాదనతో హతాశులయ్యారు. పోలవరంపై 2020 జనవరిలో సమీక్షించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2023 కల్లా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ఇది ఏ విధంగా కార్యరూపం దాల్చుతుందో ప్రభుత్వమే స్పష్టతనివ్వాలి. ఇకపోతే, పోలవరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రజల ఆశలు ఒక ఎత్తైతే, ఉత్తరాంధ్ర ప్రజలు కన్న కలలు మరో ఎత్తు. సుజల స్రవంతి పథకం ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలకు సాగు, తాగు నీరందాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు 2009 ఫిబ్రవరి 21న అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విశాఖపట్నం జిల్లా సబ్బవరంలో బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పేరుతో శంకుస్థాపన చేశారు. అప్పట్లో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7214 కోట్లు. అయితే రాజశేఖరరెడ్డి మరణించాక రాష్ట్ర విభజన వరకూ మధ్యలో పని చేసిన ముఖ్యమంత్రులు దీనిపై పెదవి విప్పలేదు. 2014లో చంద్రబాబునాయుడు సీఎం అయ్యాక, ప్రాజెక్టుకు కదలిక ఏర్పడింది. నిర్మాణ వ్యయం పెరగడం, భూ సేకరణ చట్టం%--%2013 అమల్లోకి రావడం, నిర్వాసితులకిచ్చే ప్యాకేజీలు పెరగడం వంటి కారణాలతో ప్రాజెక్టు అంచనాలు పూర్తిగా మారిపోయాయి. ప్రాజెక్టుకు వ్యయం రూ.17,050.20 కోట్లకు చేరింది. దీంట్లో తొలిదశ పనుల అంచనా వ్యయం రూ.2,022.20 కోట్లు, రెండో దశ పనుల వ్యయం రూ.15,028 కోట్లుగా నిర్ణయించారు. తొలి దశలో విశాఖపట్నం జిల్లాలోని పనులకు 2017లోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, దీన్ని రెండు ప్యాకేజీలుగా విభజించారు. మొదటి ప్యాకేజీలో రూ.900 కోట్లకు టెండర్లు ఆహ్వానించారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద రూ.10 కోట్లు విడుదల చేశారు. 2018 నవంబరులో సీఎం చంద్రబాబునాయుడు విశాఖ జిల్లా చోడవరంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కోసం శిలాఫలకం ఆవిష్కరించారు. అయితే ఈ సుజల స్రవంతి ప్రాజెక్టుకు ప్రభుత్వం నిధులిచ్చిందా లేదా, ప్రాజెక్టు పనులు ఎప్పుడు పూర్తవుతాయన్న చర్చ అవసరమే గాని అప్రస్తుతం. ఇప్పుడు ఇక్కడి ప్రజల ఆందోళనంతా పోలవరం డ్యాం ఎత్తుపైనే. పోలవరం డ్యాం ఎత్తు 45.72 మీటర్లే అయితే, ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా 64.5 టీఎంసీల నీరు ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి చేరుతుంది. దీనివల్ల ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఎనిమిది లక్షల ఎకరాలకు సాగు నీరందుతుంది. దీంట్లో పూర్వపు విశాఖపట్నం జిల్లాలో 3.21 లక్షల ఎకరాలు, విజయనగరంలో 3.94 లక్షలు, శ్రీకాకుళంలో 85 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇది కాకుండా 1280 గ్రామాల్లోని 30 లక్షల మందికి తాగు నీరందించడంతో బాటు పారిశ్రామిక అవసరాలకు కూడా ఈ ప్రాజెక్టు నీరే వినియోగించాలని ప్రతిపాదించారు. అయితే పోలవరం డ్యాం 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించి, 194.60 టీఎంసీల నీటిని రిజర్వాయరులో నిల్వ ఉంచడం వల్ల మాత్రమే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇవన్నీ పలు సందర్భాల్లో ప్రభుత్వం పేర్కొన్న అంచనాల ఆధారిత గణాంకాలు. అయితే, ఇప్పుడు పోలవరం డ్యాం ఎత్తును 41.15 మీటర్లకు కుదిస్తూ ప్రభుత్వం ప్రతిపాదించడంతో, సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారనుంది. కేవలం నిర్వాసితుల పునరావాస కల్పన విషయంలో ఎదురయ్యే ఆర్థికపరమైన ఇబ్బందుల్ని తాత్కాలికంగా తప్పించుకోడానికే డ్యాం ఎత్తును తగ్గించాలని చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రెండో దశలో మిగిలిన నాలుగు మీటర్ల ఎత్తును పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాట నమ్మశక్యంగా లేదు. డ్యాం ఎత్తు 41.15 మీటర్లకు కుదిస్తే, రిజర్వాయర్‌లో నీటి నిల్వ సామర్థ్యం 194.60 టీఎంసీల నుంచి 94.5 టీఎంసీలకు పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే జరిగితే అనుకున్న లక్ష్యాలేవీ సాధ్యం కావు. ఇక అలాంటప్పుడు ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై ఈ జిల్లాల ప్రజలు, రైతులు ఎప్పటినుంచో పెట్టుకున్న ఆశలు ఏం కావాలి? 1980లో అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్య పునాది రాయి వేసింది మొదలు పోలవరం మొదటి దశ పూర్తి చేయడానికే దాదాపు నాలుగు దశాబ్దాలు గడుస్తుంటే, రెండో దశ పనులు ఎప్పుడు మొదలవుతాయి. ఎప్పటికి పూర్తవుతాయి. సుజల స్రవంతి కోసం ఉత్తరాంధ్ర ప్రజల కంటున్న కలలు ఎప్పటికి నెరవేరుతాయి?

# ఉక్రెయిన్‌కు క్లస్టర్ బాంబులు
# దిగుమతి ప్రపంచానికి ధాన్య ఎగుమతుల బంద్!

శాంతి నెలకొనాల్సిన చోట మరింత అశాంతి తలెత్తేలా జో బైడెన్ సర్కార్ ఉక్రెయిన్‌కు క్లస్టర్ బాంబులు పంపింది. సంక్షోభాన్ని మరింత తీవ్రతరం కావించేందుకు, రష్యా మీద మరిన్ని ఆంక్షలతో నష్టపరిచేందుకు నాటో కూటమి పూనుకుంది. దానికి ప్రతిగా దాడులను మరింత తీవ్రం గావించటంతో పాటు, ఉక్రెయిన్ నుంచి నల్లసముద్రం ద్వారా జరుగుతున్న ధాన్య ఎగుమతుల ఒప్పందం నుంచి రష్యా తప్పుకుంది. ఆదివారంతో ముగిసిన ఒప్పందాన్ని అది పొడిగించలేదు. దీంతో 45 దేశాలకు ఉక్రెయిన్ ధాన్య ఎగుమతులపై అనిశ్చితి ఏర్పడింది. నౌకలకు భద్రత లేనందున రవాణా నిలిచిపోనుంది. గత ఏడాది టర్కీ చొరవతో ఐరాస మధ్యవర్తిత్వంలో కుదిరిన ఒప్పందం మేరకు ఉక్రెయిన్ రేవుల దిగ్బంధనాన్ని రష్యా ఎత్తివేసింది. దానికి ప్రతిగా తమ ఆహార ధాన్యాలు, ఎరువుల ఎగుమతులపై పశ్చిమ దేశాలు ఆంక్షలను తొలగించలేదని పుతిన్ విమర్శించాడు. మూడు ఉక్రెయిన్ రేవుల నుంచి వివిధ దేశాలకు 3.28 కోట్ల టన్నుల గోధుమలు, ఇతర ధాన్యాలు, పొద్దుతిరుగుడు పువ్వుల నూనె ఎగుమతి జరిగింది. వీటిలో 46 శాతం ఆసియా, 40 శాతం పశ్చిమ ఐరోపా, 12 శాతం ఆఫ్రికా, రెండు శాతం తూర్పు ఐరోపా దేశాలకు వెళ్లాయి. దాంతో గత ఏడాది మార్చి నుంచి ఇటీవలి వరకు ప్రపంచ మార్కెట్లో ఆహార ధరలు 23 శాతం వరకు తగ్గినట్లు తేలింది. తిరిగి పరిస్థితి మొదటికి రావటంతో సోమవారం నాడు చికాగో మార్కెట్లో గోధుమల ముందస్తు ధర 3.5 శాతం పెరిగింది. వెంటనే ఒప్పంద పునరుద్ధరణ జరగకపోతే భారత్‌తో సహా అనేక దేశాల మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఒప్పందాన్ని కొనసాగించలేదనే ఆగ్రహంతో క్రిమియా ద్వీపాన్ని రష్యా ప్రధాన భూ భాగాన్ని కలిపే వంతెన పేల్చివేసేందుకు ఉక్రెయిన్ దాడి జరిపింది. పాక్షికంగా దెబ్బతిన్న వంతెనను వెంటనే రాకపోకలకు పునరుద్ధరించినట్లు పుతిన్ సర్కార్ ప్రకటించింది. దీనికి ప్రతిగా భారీ ఎత్తున నల్లసముద్రం లోని రేవు, ఉక్రెయిన్ ఇతర ప్రాంతాల మీద రష్యా పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరుపుతున్నట్లు మంగళవారం నాడు వార్తలు వచ్చాయి. తమ తూర్పు ప్రాంతంలో పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ తమ అదుపులోనే ఉందని ఉక్రెయిన్ మిలిటరీ అధికారి చెప్పాడు. లక్ష మందికి పైగా మిలిటరీ, తొమ్మిది వందలకు మించి ట్యాంకులను రష్యా మోహరించిందని అన్నాడు. మానవ హక్కుల బృందాలు విమర్శించినా ఖాతరు చేయకుండా నిషేధిత క్లస్టర్ బాంబులను (పలు రకాల బాంబుల గుత్తి) ఉక్రెయిన్‌కు సరఫరా చేసి సంక్షోభాన్ని ప్రమాదకర మలుపు తిప్పేందుకు అమెరికా పూనుకుంది. ఎనభై కోట్ల డాలర్ల విలువగల ప్యాకేజీలో భాగంగా ఇప్పటికే వాటిని అక్కడకు తరలించింది. ఒకవేళ వాటిని తమ మీదకు వదిలితే తాము కూడా ప్రయోగించేందుకు తమ దగ్గర భారీగా నిల్వలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు



వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. ఒక రష్యా జర్నలిస్టుతో మాట్లాడినపుడు ఈ అంశాన్ని చెప్పాడు. గతంలో అమెరికా వీటిని ప్రయోగించిన ప్రాంతాలలో జరిగిన ప్రాణ నష్టం, వనరుల విధ్వంసం కారణంగా వాటిని నిషేధించారు. కొన్ని సందర్భాలలో కొన్ని బాంబులు పేలవు. వాటి గురించి తెలియక ఎవరైనా ముట్టుకుంటే సంవత్సరాల తరువాత కూడా మందుపాతరల మాదిరి పేలే ముప్పు ఉంది. గగనతలం నుంచి విమానాలు, భూమి, సముద్రాల మీద నుంచి కూడా వీటిని ప్రయోగించవచ్చు. గతంలో ఇవి పేలినపుడు మరణించిన వారిలో 94 శాతం మంది పౌరులు కాగా 40 శాతం మంది పిల్లలు ఉన్నారు. వీటిని రూపొందించే పద్ధతిని బట్టి ఒక్కో గుత్తిలో కొన్ని డజన్ల నుంచి గరిష్టంగా ఆరు వందల బాంబులను అమర్చవచ్చు. తక్కువ మంది మిలిటరీ, పరిమితమైన విమానాలు, ఓడలు, రాకెట్ వాహనాలతో భారీ నష్టం కలిగించవచ్చు. ఈ బాంబులను రకరకాలుగా రూపొం దిస్తున్నారు. మామూలుగా ఒక బాంబును వేస్తే ఒక చోటే నష్టం కలిగిస్తుంది. కానీ ఈ గుత్తి బాంబు వేసిన తరువాత అది అనేకంగా విడిపోయి విస్తృత ప్రాంతంలో పేలుళ్లకు కారణమౌతుంది. మనుషులను చంపటంతో పాటు రోడ్లు, వాహనాలు, విద్యుత్ లైన్లు ఇలా ఆ ప్రాంతంలో ఏవి ఉంటే వాటిని ధ్వంసం చేస్తాయి. కొన్ని సందర్భాలలో మానవాళి, పంటలకు ముప్పు కలిగించే జీవ, రసాయనాలతో కూడా బాంబులను రూపొందిస్తున్నారు. యుద్ధం, ఇతర సందర్భాలలో పౌరులను హెచ్చరించేందుకు, బెదిరించేందుకు రూపొందించిన కరపత్రాలను కూడా ఈ బాంబుల ద్వారా వెదజల్లిన ఉదంతాలు ఉన్నాయి. వివిధ దేశాల్లో ఇవి కలిగించిన అపార నష్టాన్ని చూసిన తరువాత 2008 మే 30వ తేదీన డబ్లిన్ నగరంలో 107 దేశాలు వీటి ఉత్పత్తి, వినియోగం, బదిలీ, నిల్వ చేయరాదని ఒక అవగాహనకు వచ్చాయి, అదే ఏడాది డిసెంబరు మూడున ఓస్లో నగరంలో ఒప్పందం మీద సంతకాలు చేశాయి. 2010 ఆగస్టు ఒకటి నుంచి అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం 111 దేశాలు సంతకాలు చేసి పార్లమెంట్లలో ఆమోద ముద్ర వేశాయి, మరో పన్నెండు దేశాలు సంతకాలు చేసినా తదుపరి ప్రక్రియను పూర్తి చేయలేదు. మన దేశం, అమెరికా, చైనా, రష్యా, ఉక్రెయిన్, పాకిస్తాన్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ఒప్పందంలో చేరలేదు. నాటోలోని ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ వంటి పద్దెనిమిది దేశాలు కూడా ఒప్పందాన్ని అమలు చేస్తున్న వాటిలో ఉన్నాయి. అవి కూడా అమెరికాను నివారించేందుకు పూనుకోలేదు. అయిష్టంగానే తాము ఉక్రెయిన్‌కు అందచేస్తున్నట్లు జో బైడెన్ ప్రపంచాన్ని నమ్మించేందుకు చూశారు. రష్యా ఉక్రెయిన్ మీద వేసినట్లు గతంలో నాటో కూటమి ఆధారం లేని ఆరోపణలు చేసింది. తాజాగా అమెరికా వాటిని ఇవ్వటాన్ని సమర్థించుకొనేందుకు ముందుగానే ఈ ప్రచారం చేసినట్లు దీన్ని బట్టి అర్ధం అవుతోంది. పట్టణాల మీద వీటిని వేయకూడదని రాతపూర్వకంగా ఉక్రెయిన్ నుంచి హామీ పొందినట్లు నమ్మించేందుకు అమెరికా చూస్తోంది. కొంత మంది ఇలా అందచేతతో తలెత్తే చట్టపరమైన అంశాల గురించి చర్చలు చేస్తున్నారు. 'నాటో' లోని కొన్ని అమెరికా మిత్రదేశాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. తప్పని చెబుతూనే ఉక్రెయిన్ ఆత్మరక్షణకు ఇస్తున్నారు గనుక అర్ధం చేసుకున్నామంటూ సమర్ధించాయి. ఐదు వందల రోజుల సంక్షోభం తరువాత ఎందుకు ఇప్పుడు వీటిని అమెరికా సరఫరా చేస్తున్నది అనే ప్రశ్న తలెత్తటం సహజం. రష్యా అదుపులో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు తాము ప్రతిదాడులు జరుపుతున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. దాదాపు నెల రోజులు కావస్తున్నా, ఎలాంటి పురోగతి లేకపోగా భారీ నష్టాలను చవి చూస్తున్నట్లు వార్తలు. ట్యాంకులు, శతఘ్నులను పెద్ద ఎత్తున నష్టపోయింది. దీనికి ప్రధాన కారణం ఆ ప్రాంతాలలో రష్యన్లు భారీ సంఖ్యలో మందుపాతరలను అమర్చినట్లు, కందకాలను తవ్వినట్లు వెల్లడి కావటంతో ఉక్రెయిన్, నాటో మిలిటరీ అంచనాలు తప్పాయి. వాటిని దాటుకొని ముందుకు పోవటం అంటే ప్రాణాల మీదకు తెచ్చుకోవటమే. అందుకే ఆ ప్రాంతాల మీద క్లస్టర్ బాంబులను వేయటం తప్ప మరొక మార్గం లేదనే నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇవి కందకాల మీద, బహిరంగంగా ఉన్న ట్యాంకులు, శతఘ్నులను పేలుళ్ల జరిపి నష్టపరుస్తాయి. పేలని బాంబులు, వాటితో పాటు జారవిడిచే మందుపాతరలను తప్పించుకొని పుతిన్ సేనలు ముందుకు పోవటం కూడా ఇబ్బందే. క్లస్టర్ బాంబులను గతంలో ప్రయోగించిన ప్రాంతాలన్నీ మిలిటరీ, పౌరులు కలసి ఉన్న ప్రాంతాలే కావటంతో అనేక మంది వీటిని నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ బాంబులలో రెండు నుంచి నలభై శాతం వరకు పేలే అవకాశం లేదని, చెట్లు, గుట్టలు, బురద ప్రాంతాల్లో పడినవి తరువాత ఎవరైనా వాటిని కదిలించినపుడు లేదా అవేమిటో తెలియని పిల్లలు, ఇతరులు వాటిని ముట్టుకున్నపుడు పేలి ప్రాణాలు తీస్తాయి. తాము ఉక్రెయిన్‌కు పంపిన ఈ బాంబుల్లో పేలనివి 2.35 శాతమే ఉంటుందని, ఎంతో మెరుగుపరచిన పరిజ్ఞానంతో రూపొందించినట్లు అమెరికా నమ్మించ చూస్తోంది. అయితే దాని రక్షణశాఖ జరిపిన పరీక్షల్లో పేలనివి 14 నుంచి 20 శాతం అంత కంటే ఎక్కువే ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌కు వాటిని అందించటమంటే అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పటమే కాదు, తీవ్ర పర్యవసానాలకూ దారి తీస్తుంది. ఉద్రిక్తతలను ఎగదోసే యుద్ధోన్మాదాన్ని ఎండగట్టాలి.

# గత చరిత్ర గుర్తు చేసుకోండి కామ్రేడ్స్!

'ఒకకమ్యూనిస్టు గ్రూపును బహిరంగంగా విమర్శిస్తే శత్రువు ఆ విషయాన్ని మొత్తం కమ్యూనిస్టు ఉద్యమానికి వ్యతిరేకంగా ఉపయోగించుకుంటాడేది ఆచరణలో అర్థమైంది' అని, అందుకే తాను ప్రచురణకు సిద్ధం చేసిన 'మావోయిస్టుల బారి నుండి మవోయిజాన్ని రక్షించటం' అనే పుస్తకాన్ని ప్రచురణకు సిద్ధం చేసి కూడా మానేశానని చెరుకూరి సత్యనారాయణ 2014లో తనకు అరవయ్యేళ్ళు నిండిన సందర్భంగా తిరుపతి మిత్రులు ప్రచురించిన 'చెరుకూరి సత్యాన్వేషణ' పుస్తకంలో రాసుకున్నాడు. ఆ ప్రకారమే ఆ తర్వాత ఏ కమ్యూనిస్టు గ్రూపునీ ఆయన బహిరంగంగా విమర్శించలేదు. తెలుగుదేశం పార్టీ వాళ్లు చేసిన ఒక మంచి పనిని ప్రస్తావించి, ఆ మాత్రం మనం చేయలేకపోతున్నామని ఆవేదన చెంది జూన్ 11వ్యాసం రాశాడు. కమ్యూనిస్టు ఉద్యమానికి చెరుకూరి తోడ్పాటు తెలిసినందువల్ల గాని, ఆయన లేవనెత్తిన ఏ ప్రశ్నకూ సమాధానం చెప్పలేని అశక్తత వల్ల గాని తెలుగు రాష్ట్రాలలో ఉనికిలో వున్న సుమారు 14 కమ్యూనిస్టు గ్రూపుల్లో ఎవరూ మాట్లాడలేదు. కాని సీపీఎం పార్టీకి చెందిన పంచాది రోజా, సూర్యదేవర సత్యనారాయణ వరుసగా జూన్ 28న, జూలై 6న రాసిన వ్యాసాల్లో మాత్రం చెరుకూరికి



సమాధానం చెప్పకపోయినా కొంచెం భుజాలు తడుముకున్నారు. మంచిర్యాల జిల్లా సీపీఎం మాజీ కార్యదర్శి అయిన సూర్యదేవర సత్యనారాయణ అసలు విషయం వదిలిపెట్టి ఏదో విషయాలు చెప్పుకొచ్చారు. ఆయా స్పందనల తర్వాత సీపీఎం జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకత్వ బాధ్యతల్లో ఉన్నవారు చిన్న చిన్న ప్రశ్నల్ని అర్థం చేసుకోలేని స్థితిలో ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించింది. సిగ్గుపడాల్సింది తమ పార్టీ కాదు వేరే కమ్యూనిస్టు పార్టీలనే అర్థంతో సూర్యదేవర వ్యాసం ఉంది. తరిమెల నాగిరెడ్డి అమరుడైనప్పుడు నీలం సంజీవరెడ్డికి సుందరయ్య లేఖ రాసి సంతాపం తెలియచేయడాన్ని ఇతర గ్రూపుల పట్ల సీపీఎం చూపించిన గొప్ప ఉదారతగా సూర్యదేవర చెప్పుకొచ్చారు. అదే సుందరయ్య కేవలం జనశక్తి టైటిల్ తీసుకొని ప్రెస్, ఇతర ఆస్తులన్నీ సీపీఎంకే వదిలివేసినప్పుడు (1969) జనశక్తి అప్పులన్నీ నాగిరెడ్డి కట్టాలని విజయవాడ సివిల్ కోర్టులో అప్పుల వాళ్ల చేత నాగిరెడ్డిపై దావాలు వేయించిన విషయం ఈనాటి సీపీఎం నాయకులకు చాలామందికి తెలియకపోవచ్చు. చివరకు అప్పులు సీపీఎం వాళ్లే కట్టాలని కోర్టులు ఆ దావాలన్నింటినీ కొట్టివేశాయి. కావలిలో జరిగిన ఒక అఖిలపక్ష సభలో కొల్లా వెంకయ్య వేదికపై ఉంటే తాను ఉండనని సుందరయ్య అలిగి వెళ్లారు. ఏలూరులో తాను ప్రసంగించాల్సిన బహిరంగ సభ తదనంతరం పాణిగ్రాహి జముకల కథ కార్యక్రమం పెడితే 'నా ఉపన్యాసం కావాలో, పాణిగ్రాహి జముకుల కథ కావాలో' తేల్చుకొమ్మని జనాన్ని అడిగారు. జముకుల కథే కావాలని జనం అరిస్తే చిన్నబుచ్చుకొని ప్రసంగించకుండా వెళ్లిపోయారు. ఇవన్నీ ఈ తరం వారికి తెలియకపోవచ్చు కాని సూర్యదేవరకి తెలియకపోవటమేమిటి? తెలంగాణ పోరాట కాలంలో అమరులైనవారు నాలుగువేల మంది అని ప్రతి మీటింగ్‌లో చెబుతారు కదా! సుందరయ్య 1983 మంది పేర్ల జాబితా రాశాడని చెప్పుకొచ్చారు. మరి మిగిలిన 2017 మంది సంగతేమిటి? 'పోలీసులు చంపినవారు మాత్రమే అమరవీరులా?' అన్న చెరుకూరి ప్రశ్నకు ఇది సమాధానం కాదు కదా! కొన్ని సీపీఎం జిల్లా కమిటీలు (ముఖ్యంగా గుంటూరు జిల్లా) అమరవీరుల పుస్తకాన్ని ప్రచురించాయని చెప్పుకొచ్చారు. ఆ పుస్తకంలో కూడా చెరుకూరి ప్రస్తావన మూడుసార్లు వుంది. పైగా ఆయనే స్వయంగా 'తుమ్మలపాలెం అమరవీరుల చరిత్ర' పుస్తకం రాశాడు. సీపీఎం వాళ్లు కొన్నిచోట్ల స్కూళ్లు నడుపుతున్నట్లు సుందరయ్య చెప్పుకొచ్చారు. ఆయా స్కూళ్లలో ఎంతమంది పిల్లలున్నారు, వారు ఎవరి పిల్లలు- అనేది ఆయనే చెప్పాలి. వాళ్లు ఇళ్ల స్థలాలు ఆక్రమించుకున్న కాలనీల్లో అసలువాళ్లు వెళ్లిపోగా కొనుక్కున్నవాళ్ల పిల్లల కోసం నడుపుతున్న స్కూలుకు, ఎన్టీఆర్ మోడల్ స్కూలుకు సారూప్యత ఏముంది? వీళ్లు చెబుతున్న పాఠశాలల్లో అమర వీరుల పిల్లలు లేరు కదా! మీ పార్టీ హోల్‌టైమర్ల పిల్లలు కొంతమంది ఒక స్కూలులో ఉన్న మాట నిజం కావచ్చు. మీ పార్టీ పూర్తికాలపు కార్యకర్తలకు సహకరించటం గొప్ప కాదు కదా! ఆలికి అన్నం పెట్టటం ఊరికి ఉపకారం చేయటం కాదు కదా!. తెలుగుదేశం చేసిన ఒక మంచి పనిని ప్రస్తావిస్తే చెరుకూరి ఆ పార్టీని అభిమానిస్తున్నట్లు నర్మగర్భంగా రాసుకున్నవాళ్లు అనేక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకొని, పసుపు జెండా - ఎర్రజెండాలు మెలివేసి ఎగరేశారు! వారు దానం చేసినందునే కదా 94 ఎన్నికల్లో చెరి 14 చోట్ల ఎమ్మెల్యేలుగా, రాజ్యసభ సభ్యులుగా వెలిగిపోయింది? ఇదంతా మర్చిపోయి మరీ తెలుగుదేశం చేసిన మంచి పనికి స్పందించటం నేరమన్నట్లు మాట్లాడటం ఏమిటి? ఎన్టీ రామారావు, చంద్రబాబు ప్రభుత్వాలు దానం చేసిన భూముల్లోనే కదా మన విజ్ఞాన కేంద్రాలు వెలిగిపోతూ, ముద్రణాలయాల శబ్దతరంగాలు వీనుల విందు చేస్తున్నది? తెలుగుదేశం పార్టీని అభిమానించింది చెరుకూరి గారా? వారితో పొత్తులకు ఎగబడుతున్న పార్లమెంటరీ కమ్యూనిస్టు పార్టీలా?

## సింగిల్ పర్మిట్ విధానం, ఫిట్నెస్ ఫీజులు తగ్గించాలి



ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు: మంత్రి కేటీఆర్ ను కలిసిన లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎలాగైనా సమస్య నివారణకు కృషి చేయాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ వినతి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారన్న అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని, ఫిట్నెస్ ఫీజులు తగ్గించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర మంత్రి కేటీఆర్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ రామచంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, కోశాధికారి సుధాకర్ గౌడ్ తదితరులు కలిసి మంత్రి కేటీఆర్ కు తమ సమస్యలు విన్నవించుకున్నారు. సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్.. గౌరవ అధ్యక్షుడు మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు హామీ ఇచ్చినట్టు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ తెలిపారు. ఇదివరకే తెలంగాణ ప్రభుత్వం అనేక సమస్యలను పరిష్కరించి లారీ వ్యవస్థకు మంచి ఊపు ఇచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కు పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం కేటీఆర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సమస్యలను క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్, రామచంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, కోశాధికారి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## 28న పాలీసెట్ స్పాట్ కౌన్సిలింగ్

ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మున్సిపాలిటీ సమీపంలో ఉన్న ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశాలకు ఈనెల 28న స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ AK శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ ఎంట్రన్స్ లో అర్హత సాధించిన విద్యార్థులు, పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు జూలై 25 నుంచి 27వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్లలో పాలిసెట్ ఎంట్రన్స్ లో అర్హత సాధించిన విద్యారులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కృష్ణయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన విశ్వనాథ్పూర్ గ్రామ ప్రజలు నాయకులులి



ప్రజా పాలన ప్రతినిధికొందుర్గు కొందుర్గు మండల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్ పెక్టర్ కృష్ణయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపి పూలమాల శాలువాతో సన్మానించిన్న విశ్వనాథ్ పూర్ గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి యువకులు, నాయకులు, రైతులు తదితరులు ఈ సందర్భంగా ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ విశ్వనాద్పూర్ గ్రామం నుంచి నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్యేక ఒక్కరికి ధన్యవాదాలు శాంతి భద్రతలు పరిక్షించే విషయంలో తమతో సహకరించాలని వాహనాలు నడిపేటప్పుడు నియమ నిబంధనలను పాటించాలన్నారు అదేవిధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కొందుర్గు మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్లల్లోని ప్రజలు సురక్షిత నివాసలకు మారాలన్నారు అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు దీంతోపాటు గ్రామ సమీపంలోని వాగులు చెరువుల వద్దకు వెళ్ళరాదు అని అన్నారు పిల్లలు యువకులు వెళ్లకుండా తల్లిదండ్రులను దృష్టి పెట్టాలన్నారు ముఖ్యంగా విధి స్తంభాలని వైర్లని పట్టుకోరాదు వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ మోటార్లతో జాగ్రత్త వహించాలి ఇంటి పరిసరాలని ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి వర్షాల ప్రభావంతో కొత్తనీరు చేరుతుంది కాబట్టి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది పిల్లలు పెద్దలు వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలి అత్యవసరము ఉంటే తప్ప బయటకు వెళ్ళకూడదని అన్నారు.

## ఈ యల్ వి బిల్డర్స్ చైర్మన్ బడుగు వర్గాల ఆశా జ్యోతి ఈ.శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై తేది 20 ప్రజాపాలన ప్రతినిధి: తన జన్మదినమును ఇబ్రహీంపట్నం లోని మాతా పితరుల సేవా సదనం లోని వృద్ధుల మధ్య ఈ ఎల్వి బిల్డర్ చైర్మన్ ఈ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమం లోని వారికి లంచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని గజ మాలతో లయన్ కే.వి.రమేశ్ రాజు సన్మానించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గాజులవినోద్,శ్రీరాములు, సర్పంచ్ శ్రీశైలం యాదవ్, సంతోష్ పటేల్, అడ్వకేట్ ప్రశాంత్ రెడ్డి, కమలా పూర్ సర్పంచ్ ఇద్దయ్య, ముదిగొండ సర్పంచ్ జైహింద్ రెడ్డి, కర్మ సంఘం ప్రెసిడెంట్ పాపయ్య, పారిశ్రామిక వేత్త మహేష్ ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

## పద్మశాలి రాజకీయ యుద్ధభేరి కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 13న చలో కోరుట్ల



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఛలో కోరుట్ల నినాదంతో పద్మశాలీల ఆత్మ గౌరవ సభను ఆగస్టు 13 న ఏర్పాటు చేసినట్లు పద్మశాలి రాజకీయ యుద్ధ బేరి కమిటీ అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీనరసయ్య తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీ కులాలలో పద్మశాలీలు అత్యంత వెనుకబడిన కులాలలో ముందు వరసలో ఉన్నారని,తెలంగాణ ఉద్యమం లో పద్మశాలి ల పాత్ర కీలకం అన్నారు. తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, వనం ఝాన్సీ, ఆలే నరేంద్ర పద్మశాలి లే అన్నారు.నేటికీ పద్మశాలి లను ఓటు బ్యాంక్ రూపంలో వాడుకుంటున్నారని, చట్ట సభలలో అవకాశం మాత్రం నేటికీ కరువైందన్నారు.రానున్న ఎన్నికలలో అన్ని పార్టీ లలోని పద్మశాలి లకు అన్ని పార్టీ లు అవకాశం కల్పించాలన్నారు. పద్మశాలీల అభివృద్ధి కోసం సామాజిక స్పృహతో రాజ్యాధికారమే లక్ష్యంగా రాబోవు ఎన్నికలలో 10 శాసనసభ స్థానాలు,తెలంగాణ రాష్ట్రం అంతట జనాభా ప్రాతిపదికన ఎక్కువ సంఖ్యలో ఉన్న పద్మశాలీలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని కోరుట్ల పట్టణంలో నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీలందరూ ఈ సభలో పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు రుద్ర శ్రీనివాస్,భోగ వెంకటేశ్వర్లు,వేముల సురేందర్,రామశ్రీనివాస్,భూరమల్లేశం పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు జిల్లా పరిషత్ కార్యాలయంలో అందజేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్ జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో బోనకల్ మండలానికి మంజూరైన 742,000 రూపాయల విలువగల 21 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం జిల్లా పరిషత్ కార్యాలయం లో గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ వివిధ కారణాల ద్వారా అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సందర్భంలో స్థానిక నాయకుల ద్వారా బిల్లులు అందజేసినప్పుడు వాటిని సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసిన సందర్భంలో కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గొప్ప హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసి ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మన కష్టాలలో ఆదుకున్న ఇంతటి గొప్ప ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వాన్ని లబ్ధిదారులందరూ ఆశీర్వదించి మరింత అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బీఆర్ఎస్ నాయకులు భూక్యా సైదా, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



చేవెళ్ల జూలై 20, (ప్రజాపాలన): చేవెళ్ల మండల గుండాల గ్రామానికి చెందిన యాల లక్ష్మారెడ్డి అనారోగ్యంతో గత నెల 13వ తేదీన మృతి చెందాడు..ఈ విషయం తెలుసుకున్నకిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గురువారం గుండాల గ్రామానికి వచ్చి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయంగా రూ.5 లక్షలు అందజేసి మా నాతోని చాటుకున్నారు. వారు మాట్లాడుతూ యాలాల లక్ష్మారెడ్డి తన కంపెనీలో గత 21 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని , అతను అనారోగ్యంతో మరణించాడు అనే విషయం ఆలస్యంగా తెలిసిందని, లక్ష్మారెడ్డి కుటుంబానికి ఎలాంటి సహాయమైనా అందిస్తానని, భరోసా ఇచ్చారు.లక్ష్మారెడ్డి ఇద్దరు పిల్లల వైష్ణవి విష్ణువర్ధన్ రెడ్డి ల చదువులకు అయ్యే ఖర్చు తానే భరించి, తమ కంపెనీలో %ఎశ్రీతీ% ఉద్యోగం ఇస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ గారు, చేవెళ్ల నియోజకవర్గం నాయకులు పామేనా భీమ్ భారత్, షాబాద్ దర్శన్, చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి,%ూూజు% చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచులు, ఉప సర్పంచులు,%వీూజ% లు, నాయకులు, గుండాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## గ్రామ పంచాయతీ కార్మికుల రౌండ్ టేబుల్ సమావేశం



మంచిర్యాల టౌన్, జూలై 20, ప్రజాపాలన : గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అందరిని పేర్మినెంట్ చేయాలని గ్రామ పంచాయతీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రోజున జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. ప్రకాష్ సిపిఐ టౌన్ ప్రెసిడెంట్ ఖలీందర్ ఖాన్ హాజరై మాట్లాడుతూ గ్రామల్లో పారిశుద్ధ కార్మికులందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది పనిచేస్తున్నారు. కానీ ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చాలా దుర్మార్గం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మీరు చేసే పోరాటాలకు అండగా ఉంటామని అన్నారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి గ్రామాల్లో పారిశుద్ధ పనులు చేస్తున్నటువంటి కార్మికుల పైన ప్రభుత్వం వివక్షత చూపించడం చాలా దారుణం ఒక వైపు రోజు రోజుకి నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుంటే వేతనాలు సరిపోక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి జివో 51 రద్దు చేసి జివో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు. సమ్మె పై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాలుగా పలు ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యాక్షులు పౌలు కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ అనిల్ అన్ని మండలల గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చినందుకు కార్పొరేటర్ సుభాష్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన కళావతి



మేడిపల్లి, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేద ప్రజలకు ఇచ్చినటువంటి హామీలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన కళావతి భర్త సూర్య నందన్ రెడ్డి తనకు డబల్ బెడ్ రూమ్ పట్టా వచ్చినందుకుపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ ను కలిసి సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళావతి సీఎం కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కీడ్రా పద్దతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక

### జిల్లా అదనపు కలెక్టర్ సంస్థలు బి. రాహుల్



మంచిర్యాల బ్యూరో, జూలై 20, ప్రజాపాలన : 2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులను లక్కీడ్రా పద్ధతిన ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పి.రవీందర్రెడ్డితో కలిసి తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్కీడ్రా పద్ధతిన విద్యార్థినీ, విద్యార్థుల ఎంపిక ప్రక్రియ సజావుగా సాగిందని, 1వ తరగతిలో ప్రవేశం కోసం 113 మంది దరఖాస్తు చేసుకోగా 91మందిని ఎంపిక చేయడం జరిగిందని, 5వ తరగతిలో 146 మంది దరఖాస్తు చేసుకోగా 92 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏకాగ్రత, చిత్తశుద్ధితో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి యం.రవీందర్, సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన చెట్టును తొలగించిన బీజేపీ నాయకులు బండారు వెంకట్రావు



మేడిపల్లి, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి):గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రామంతాపూర్ డివిజన్ ఇందిరా నగర్లో పెద్ద వేప చెట్టు కూలి పోవడం జరిగింది. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ కు తెలియజేయగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు డిఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించి చెట్టును పూర్తిగా తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ రాములు, డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, పడిగం నగేష్, అల్లాడి నిరంజాన్ గౌడ్, మామిళ్ల సుధాకర్ యాదవ్, కపిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యూనిట్ 1 పంప్ హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్




మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూలై 20, ప్రజాపాలన: నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం గుండం పల్లి. గ్రామం లోని యూనిట్ 1. పంప్ హౌస్ ను.గురువారం జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా పల్లెప్రకృతి వనాన్ని , యూనిట్ 1 పంప్ హౌస్ లో ప్యాకేజీ 27 లక్ష్మీ నరసింహా స్వామి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ తో నిర్మిస్తున్న ప్రాజెక్టు నిర్మాణ పనులను డెలివరీ సిస్టర్న్ యూనిట్ 1 ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ అధికారులు సుశీల్ కుమార్, రామారావు , ఎంపిడిఓ మోహన్, యంపిఒ అజీజ్ ఖాన్,. పంచాయితి సెక్రెటరీ, తదితరులు. పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న మధిర నియోజకవర్గం

## ఎన్నికల సమరంలోకి రాజకీయ పార్టీలు

మధిర రూరల్ జూలై 20 ప్రజాపాలన ప్రతినిధిమధిర నియోజకవర్గం నేపథ్యంపోరాటాల గడ్డ, రాజకీయ చైతన్యం కలిగిన మధిర నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో మధిర నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజా పాలన ప్రతినిధి ప్రత్యేక కథనం. మధిర నుండి ప్రాధనిత్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేతగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర సైతం పూర్తి చేశారు. పాదయాత్ర అనంతరం తొలిసారిగా మధిరకు వచ్చిన భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ మరోసారి అధికార పార్టీ నుండి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ హెూదాలో నియోజకవర్గంలో ప్రతిరోజు ఎదో ఒక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నిరంతరం ప్రజల్లో ఉంటున్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో నిర్వహిస్తూ ప్రజల వద్దకు చేరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులుగా నియామకమైన మధిర టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకుసంసిద్ధమవుతున్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. 1952లో మధిర నియోజకవర్గం 84 గ్రామాలతో కలిసి ఏర్పడింది. మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత మధిర నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, వైరా తల్లాడ మండలాలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో మధిర నియోజకవర్గ నుండి వైరా తల్లాడ మండలాలు వేరు కాగా, కొత్తగా చింతకాని ముదిగొండ మండలాలు చేరాయి.కోట్లాది రూపాయలతో అభివృద్ధిమధిర పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. 36 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నారు. 5.70 కోట్ల రూపాయలతో ట్యాంకుబండ నిర్మాణ పనులు, 4.50 కోట్ల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవాలు చేశారు. మూడు కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోర్టు నూతన భవనాల నిర్మాణం కోసం 21 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయలు మంజూరయ్యాయినియోజకవర్గంలో పరవళ్లు తొక్కుతున్న మూడు



నదులునియోజకవర్గంలో మున్నేరు, వైరా నది, కట్టలేరు మూడు నదులు ప్రవహిస్తున్నాయి. మున్నేరుపై పండ్రేగిపల్లి ప్రాజెక్టు, వైరానదిపై జాలిముడి ప్రాజెక్టు కట్టలేరుపై కట్టలేరు ప్రాజెక్టులతెలంగాణ తిరుపతిగాజమలాపురంనియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచింది. అదేవిధంగా చిన్న కాశిగా మధిర మృత్యుంజయ స్వామి ఆలయానికి పేరు ఉందినియోజకవర్గంలో మొత్తం ఓటర్లుమధిర నియోజకవర్గంలోని ముదిగొండ, చింతకాని, బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం 2,09,945 మంది ఓటర్లు ఉన్నారు.వారిలో పురుషులు 1,02,2 41 మంది ఓటర్లు ఉండగా మహిళలు 1,07,698 ఉన్నారు. ఇతరులు ఆరుగురున్నారు.మధిరలో మాదిగ సామాజిక వర్గానికి అత్యధిక ఓట్లుమధిర నియోజకవర్గంలో దాదాపు నలభై వేల పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పోటీ చేయడంతో 25వేల ఓట్లు వచ్చాయి ఆ తర్వాత 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మందకృష్ణ మాదిగ పోటీ చేస్తే 22 వేలు ఓట్లు వచ్చాయి.భట్టి కమల్ రాజు మధ్య హెూరాహెూరీ పోరుపునర్విజన్లో 2009లో మధిర నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయగా సిపిఐ టిడిపి మద్దతు సిపిఎం నుండి లింగాల కమల్ రాజ్ పోటీ చేశారు. అప్పుడు 1400 ఓట్లు తేడాతో కమల్ రాజు భట్టి చేతిలో ఓడిపోయారు. అప్పటివరకు సిపిఎం ఎమ్మెల్యేగా ఉన్న కట్టా వెంకట నరసయ్య సిపిఎం పార్టీకి రాజీనామా చేయటంతో ఎన్నికల్లో కమల్ రాజు ఓడిపోయారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లొ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మరోసారి సిపిఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన కమల్ రాజు 12 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆఎన్నికల్లో మధిరలో ఫ్యాన్ గుర్తు ఉండటం వల్ల కమల్ రాజ్ కి ఓటమి తప్పలేదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నరసింహులు పోటీ చేసి మూడో స్థానానికి వెళ్లారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొమ్మెర రామ్మూర్తికి కేవలం 1200 ఓట్లు మాత్రమే వచ్చాయి. 2018లో ఎన్నికల్లో మూడోసారి తెలుగుదేశం మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా భట్టి విక్రమార్క బరిలోకి దిగారు. టిఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి కమల్ రాజ్ పోటీ చేయగా మూడువేల నాలుగువందల ఓట్ల తేడాతో మళ్ళీ ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో సిపిఎం బిఎల్ఎఫ్ అభ్యర్థిని రంగంలోకి దింపడంతో కమల్ రాజుకు ఓటమి తప్పలేదు. బిఎల్ఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కోటా రాంబాబుకి 22 వేలు ఓట్లు వచ్చాయి. రిజర్వేషన్ అయిన తర్వాత మూడుసార్లు మల్లు భట్టి విక్రమార్క కమల్ రాజు మధ్య పోరు హెూరాహెూరిగా కొనసాగింది. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు భట్టి విక్రమార్క నాలుగోసారి బరిలోకి దిగబోతున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు కమల్ రాజుకే టికెట్ కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈసారి మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీదే విజయం అని ఆ పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నారు. బిఆర్ఎస్ పాలనలో మధిర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఆ పార్టీ అమలు చేస్తున్న రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, సామాజిక పెన్షన్లు, గెలిపిస్తాయని ఆశతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క నాలుగో సారి సునయనంగా విజయం సాధిస్తారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చలేదని, రుణమాఫీ చేయలేదని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వటం లేదని, దళిత బంధు ఇవ్వలేదని, ఇళ్ల స్థలాలు ఇవ్వటం లేదని దీనిపై ఆ పార్టీ పట్ల ప్రజల ఆగ్రహంగా ఉన్నారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. అంతేకాకుండా అధికార పార్టీకి చెందిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్లో చేరటం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందని, భట్టి విజయం నల్లేరు మీద నడికేనని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు.

మధిర నియోజకవర్గంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు వివరాలుమధిర నియోజకవర్గానికి తొలిసారిగా 1952 లో ఎన్నికలు జరగగా, ఒక ఉప ఎన్నికలతో పాటు 16 సార్లు మధిర నియోజకవర్గం ఎన్నికలు జరిగాయి. 1952లో కొండబోలు వెంకయ్య. పిడియఫ్1957 బొమ్మ కంటి సత్యనారాయణ. (కాంగ్రెస్)1962 లో దుగ్గినేని వెంకయ్య. (కాంగ్రెస్)1967లో దుగ్గినేని వెంకయ్య. (కాంగ్రెస్)1972లో దుగ్గినేని వెంకట్రావమ్మ (కాంగ్రెస్)1978లో బండారు ప్రసాదరావు (కాంగ్రెస్ ఐ)

.1983 లో శీలం సిద్ధారెడ్డి (కాంగ్రెస్).1985లో బోడెపుడి వెంకటేశ్వరరావు (సిపిఎం)1989లో బోడెపుడి వెంకటేశ్వరరావు (సిపిఎం)


1994లో బోడెపుడి వెంకటేశ్వరరావు సిపిఎం1998లో కట్టా వెంకట నరసయ్య (సిపిఎం) 1999 కొండబాల కోటేశ్వరావు (టిడిపి) 2004 లో కట్టా వెంకట నరసయ్య (సిపిఎం)2009 లో మల్లు విక్రమార్క (కాంగ్రెస్)2014 లో మల్లు భట్టి విక్రమార్క (కాంగ్రెస్)2018 లో భట్టి విక్రమార్క (కాంగ్రెస్) ఇప్పుడు వరకు ప్రస్తుతం ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఒకసారి ఎమ్మెల్సీ మరో మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో అధికారపక్ష పార్టీ ప్రతిపక్ష హెూదాలో ఎమ్మెల్యే బట్టి విక్రమార్క పోటీలతో అధికార పక్ష పార్టీ లింగాల కమల్ రాజు మధ్య పోటీ హెూరాహెూరీ పోటీ జరుగుతుందని నియోజవర్గ గట్టి పోటీ ఉంటుందని విశ్లేషణ జరుగుతుంది

## అక్రమ అరెస్టులతో, ప్రశ్నిచే గొంతులను, ఉద్యమాన్ని, ఆపలేరు: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్



ఇబ్రహింపట్నం జూలై తేది 20 ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి పేద ప్రజలకి డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు పేద ప్రజల కలను సాకారం చేయనటువంటి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించెలా కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అధ్యక్షులు అయిన తర్వాత మొదటిసారిగా మన రంగారెడ్డి జిల్లాలో బాటసింగారం అన్నమాచార్య కాలేజ్ వద్దగల నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద క్షేత్రస్థాయి పరిశీలనకు విచ్చేస్తున్న సందర్భంగా ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి నాయకుల అక్రమ అరెస్టు సరైన పద్ధతి అని అన్నారు.లిరంగారెడ్డి జిల్లా కార్యదర్శి, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ పొట్టి రాములులి మాట్లాడుతూ నయా నిజాం కేసీఆర్ మరోసారి తన నియంతృత్వ పోకడలను చూపిస్తున్నారు. ప్రజలకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించడానికి బాట సింగారం వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేయమని ఆదేశాలు జారీ చేశారు.ప్రశ్నించే గొంతుకలను అణచివేసే రీతిలో తీసుకున్న ఈ చర్య బీఆర్ఎస్ పార్టీ భయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది పేదలకు అండగా బిజెపి తెలంగాణ నేడు చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనా కార్యక్రమాన్ని అడ్డుకోవడం ద్వారా కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల వ్యతిరేక ప్రభుత్వం అన్న విషయం బట్టబయలైంది అరెస్ట్ అయిన వారిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు తుల నరసింహ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్, రంగారెడ్డి జిల్లా మీడియా సెల్ కన్వీనర్ అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ లాల్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు సిద్ధగోని గణేష్ గౌడ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రావుల మహేష్ తదితరులు ఉన్నారు.

## పిల్లలమర్రి లక్ష్మయ్య, నాగరత్నమ్మ జ్ఞాపకార్థం ఆరు లక్షలతో భోజనశాల నిర్మాణం



మధిర రూరల్ జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడు చిలుకూరు గ్రామంలో పిల్లలమర్రి నరసింహారావు, అన్నపూర్ణమ్మ దంపతుల ఆర్థిక సహాయంతో మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బోజనశాలను గురువారం వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీ, ప్రధానోపాధ్యాయులు పూట్ల శంకర్రావు, పిల్లలమర్రి రాంబాబు స్వాతి, రావిరాల లక్ష్మణ్ రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈ నెల 22,23 తేదీలలో వేగన్ ఫెస్టివల్...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): పాల ఉత్పత్తులు అవసరం లేకుండానే ఆరోగ్యకరమైన శాఖాహారం తో ''ఆహారం -పర్యావరణం ఆరోగ్యకరమైన ఆహారాన్ని బుజిద్దాం, ఆకుపచ్చ బాట నడుద్దాం ''అనే ప్రధాన ఉద్దేశ్యం తో వేగన్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు సి పి ఆర్ పర్యావరణ విద్యా కేంద్రం సౌత్ ఇండియా డైరెక్టర్ సుధాకర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హైదరాబాద్ విద్యా కేంద్రం డైరెక్టర్ వెంకట రత్నం తో కలిసి మాట్లాడుతూ పశుసంపద పెంపకం పర్యావరణంపై అతిపెద్ద పాదముద్రను వేస్తోందని,ఇది ప్రపంచగ్రీన్ హౌస్ వాయువుల ఉత్పత్తిలో 18 శాతాన్ని ఆక్రమించిందన్నారు.వాతావరణ మార్పులపై ఇది తీవ్రప్రభావాన్ని చూపుతోందని,ప్రస్తుతం మనం సేవిస్తోన్న పాలు 59 రకాల వివిధ శక్తివంతమైన హార్మోన్లు కలిగి మానవ ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తున్నాయన్నారు. వాతావరణ మార్పులను నివారించడానికి పాలకు ప్రత్యామ్నాయంగా మంచి ప్రోటీన్లు అధికంగా ఉండే ఆకుకూరలు, కాయధాన్యాలు, చిక్కుళ్ళు, ఆకుపచ్చసహజ ఉత్పత్తులైన సోయా, సోయా బీన్స్, పుట్టగొడుగులు, ప్రత్యామ్నాయ వృక్ష సంబంధిత కొబ్బరి పాలు, బాదాం పాలు, వేరుసెనగ పలు తదితరాలను వినియోగించాలని సూచిస్తున్నామన్నారు. ఈ వేగన్ ఫెస్టివల్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మండల సర్వ సమావేశం




తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల మీద పనులను తెచ్చి చేయించాలని అభివృద్ధి అధ్యక్షురాలు కరుణ జయప్రసాద్ అన్నారు బషీరాబాద్ లో గురువారం రోజు జరిగిన మండల సర్వ సమావేశంలోని ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ప్రస్తావించారు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించినప్పుడే ప్రజలు గుర్తిస్తారని మంచి పేరు వస్తుందని ఆమె అన్నారు ప్రతి ఒక్కరూ అభివృద్ధి పట్టించుకోని అభివృద్ధి కోసం నిధులు కేటాయించుకునేలా కూడా పోరాటం పోరాటం చేయాలని కోరారు . మండల తాసిల్దార్ ఎన్ వెంకటస్వామి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలను ప్రస్తుతం వర్షాలు ఎక్కువ పురుషులైన శైలందరూ చురుకుగా ఉండాలని ఏమైనా కోడలు పూలే విధంగా ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయాలు కమిటీ కోరారు అప్రమత్తం చేయాలని వర్షాలు జోరుగా కురుస్తున్నాయని ఇల్లు కూలిపోయి ఇండ్లలో ఉండకూడదని అక్కడ కరెంటు షాక్ లో ఇతర పురుగుల మంత్రి విషయాలపై జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు మండల తాసిల్దార్ కార్యాలయాల ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ప్రజలు సమస్యలను కూలిపోయిన ఇండ్ల సమాచారం,ఇండ్ల సమాచారం తెలపాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంస్థల పరిష్కరించడంలో ప్రతి ఒక్క ప్రతినిధి సర్పంచ్ ప్రజలు అప్రమత్తంగా ఉండే సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలు గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఎంపీడీవోరమేష్ మాట్లాడుతూ అధికారుల్లో దృష్టికి ప్రజలను తీసుకొచ్చి శాంతియుతంగా ప్రజలకు పరిష్కరించుకోవాలని అభివృద్ధి పనుల నుంచి అప్రమత్తంగా ఉండాలని కోరారు ఎంపీపీ అధ్యక్షురాలు కరుణ జయప్రసాద్ మండల అభివృద్ధి పనులకు నాకు మూడు లక్షల మనుసులు మాత్రమే కేటాయించారని వైస్ ఎంపీపీ అన్నపూర్ణ అధ్యక్షురాలు దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమం అనంతరం 10 లక్షలు నిర్మించిన శాంపిన క్లాక్ కాంప్లెక్స్ ను మండల ప్రజాపరుచుట అధ్యక్షురాలు ఎంపీపీ కరుణ తదితరులు ప్రారంభించారు. ఐదు కాంప్లెక్స్ లను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక గత నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో అన్నదానం



మధిర జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు స్థానిక సాయి బాబా ఆలయంలో దాతలు సహకారం తో ఎర్పాటు చేసిన అన్నదానాన్ని నిర్వాహకులు వంకాయల పాటి నాగేశ్వరరావు, దేవి శెట్టి రంగారావు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం దాతలు సహకారంతో ఏర్పాటు చేసే సాయి ప్రసాదం భక్తులందరికీ ప్రసాదు అందించడం జరుగుతుందని. అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ సాయి కృప అందరికీ ఉండాలని వారు తెలిపారు సాయిబాబా దేవాలయంలో సాయంత్రం పల్లకి సేవ సాయి సేవ భజన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సేవా భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఒకేసారి వెంటనే రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పెద్దమందడి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పంట రుణా మాఫీ చేయకపోవడంతో ఒక్కొక్క రైతు రుణం వేల నుంచి లక్షల వరుకు పేరుకుపోయన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బ్యాంకులో ఉన్న రైతుల రుణాలకు వడ్డీలపై వడ్డీలు వేస్తూ అప్పులు రెట్టింపు చేస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే రైతుల రుణమాఫీని అమలు చేసి రైతాంగాన్ని అదుకోవలన్నారు. డిమాండ్ చేస్తున్నాం. రైతులను రెచ్చగొట్టి రైతు వేదికల దగ్గర రాజకీయాలు చేయడం తగదన్నారు. రైతులు బ్యాంకుల దగ్గరకు వెళ్లి రైతుబంధు డబ్బులు ఇవ్వమని అడిగితే లోన్ మొత్తం కట్టాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పెట్టుబడికి కష్టమవుతుందని చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, మండల కాంగ్రెస్ నాయకులు వాకిటి శ్రీనివాసులు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దయాకర్, మాజీ సర్పంచ్ కురుమయ్య, లక్ష్మి కాంత్ రెడ్డి, శివరాజ్, జనార్ధన్, ఎండి వహీద్, రమేష్ గౌడ్, మన్యం, వేణుగోపాల్ రెడ్డి, నరసింహ, బుచ్చారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కూలీలు సమ్మె

## గత సంవత్సరం కూలీ ఇస్తామని అన్నదాతలు పట్టు

## ఇరు వర్గాలు పోటా పోటీగా మైకు ద్వారా ప్రచారం



బోనకల్, జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి: కూలి రేట్లు పెంచాలని బోనకల్లు గ్రామంలో వ్యవసాయ కూలీలు బుధవారం సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో కూలీలకు రైతులకు మధ్య చర్చలు జరిగి కూలీలు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలని వ్యవసాయ కూలీలు రైతులను అడగగా రైతులు గత సంవత్సరం కూలి మాత్రవే ఇస్తామని పట్టుబట్టారు. దీనితో వ్యవసాయ కూలీలు గత సంవత్సరం కూలి ఇస్తే రైతులకు గ్రామంలో కూలీలు ఎవరు పనికి వెళ్లొద్దని,ఎవరైనా కూలికి వెళితే 1000 రూపాయలు జరిమానా విధిస్తామని, కూలీలు బుధవారం రాత్రి మైకు ప్రచారం నిర్వహించారు. దీనికి పోటీగా రైతులు వ్యవసాయ కార్మికులకు గత సంవత్సరం కూలి కంటే ఎక్కువ కూలి ఇచ్చి తీసుకెళ్తే అటువంటి రైతులకు 10,000 రూపాయలు జరిమానా విధిస్తామని అన్నదాతలు గురువారం ఉదయం మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. దీంతో వ్యవసాయ కార్మికుల, రైతుల మధ్య ప్రతిస్తంభన ఏర్పడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన బోనకల్ రెవిన్యూ పరిధిలో సుమారు 2,500 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కూలీలు తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది రోజు కూలి 250 రూపాయలు అన్నదాతలు చెల్లించారు. ఈ సంవత్సరం రూ.300 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గత సంవత్సరం మిర్చి తోటలో కలుపుతీస్తే రూ.300 చెల్లించారని ఈ సంవత్సరం రూ.400 ఇవ్వాలని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గత సంవత్సరం పత్తి విత్తనాలు నాటితే ఎకరానికి పెద్ద అచ్చుతో వేస్తే 500 రూపాయలు చిన్న అచ్చుతో వేస్తే 600 రూపాయలు ఇచ్చారని వ్యవసాయ కార్మికులు తెలిపారు. ఈ సంవత్సరం పెద్దచ్చుకి రూ.800 రూపాయలు చిన్నచ్చుకి రూ.1000 ఇవ్వాలని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో పత్తి విత్తనాలను నాటారు. కానీ పత్తి విత్తనాలు నాటిన తర్వాత వ్యవసాయ కార్మికులు కొత్త రేట్లు ఇవ్వాలని రైతులను డిమాండ్ చేశారు. అందుకు రైతులు వ్యవసాయ కార్మికుల డిమాండ్ ను అంగీకరించలేదు. దీంతో నేటి వరకు పత్తి విత్తనాలు నాటినందుకు కూలి వ్యవసాయ కార్మికులు రైతుల వద్ద నుంచి తీసుకోలేదు. కొత్త రేటు ప్రకారం ఇస్తేనే కూలి తీసుకుంటామని వ్యవసాయ కార్మికులు పట్టుబడుతున్నారు. దీంతో రైతుల, వ్యవసాయ కార్మికుల మధ్య వివాదం తలెత్తింది. ఈ వివాదం చివరకు ఇరువు వర్గాలు మైకు ద్వారా గ్రామంలో ప్రచారం చేసుకునేంతవరకు వెళ్ళింది. 22 గ్రామాలకు బోనకల్ మండల కేంద్రమని ఇక్కడ కూలి రేట్లు పెంచకుండా మిగతా గ్రామాలలో కూలి రేట్లు ఎలా పెంచుతారని, ఇక్కడ కూలి రేట్లు పెంచితే అన్ని గ్రామాల్లో కూలి రేట్లు పెంచుతారని వ్యవసాయ కార్మికులు తమ వాదన వినిపిస్తున్నారు. కొత్త రేట్లు ప్రకారమే కూలి చెల్లించాలని లేకపోతే వ్యవసాయ పనులకు తాము వచ్చేది లేదని వ్యవసాయ కార్మికులు సమ్మె బాట పట్టారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రతి సంవత్సరం వ్యవసాయ పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది అంటున్నారు. ఎరువుల, విత్తనాల, పురుగు మందులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. పైగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ విధానాలతో, ప్రకృతి వైపరీత్యంతో నష్టపోతునే ఉన్నామని అన్నదాతలు అంటున్నారు. పైగా ఎంతో కొంత చేతికొచ్చిన పంటకు కూడా గిట్టుబాటు, మద్దతు ధరలు రావడం లేదని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని అన్నదాతలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 22 గ్రామాలలో ఈ సంవత్సరం ఎక్కడ కూలి రేట్లు పెంచలేదని కానీ బోనకల్ గ్రామంలో కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మికులు పట్టుబట్టటం సరైన పద్ధతి కాదని అన్నదాతలు అంటున్నారు.

కూలి రేట్లు పెంచాల్సిందే: అంతోటి జమలమ్మ, జంపాల లక్ష్మి

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కూలి రేట్లు పెంచాల్సిందేనని ముఠామేస్త్రిలు అంతటి జమలమ్మ, జంపాల లక్ష్మి స్పష్టం చేశారు. కూలి రేట్లు పెంచకపోతే వ్యవసాయ పనులకు వెళ్ళేది లేదని ఎవరైనా కాదని వ్యవసాయ కార్మికులు రైతుల పనులకు వెళితే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు.

గత సంవత్సరం కూలి రేట్లు మాత్రమే ఇస్తాం: రైతులు గద్దల కరుణాకర్, యార్లగడ్డ శ్రీనివాసరావు

గత సంవత్సరం కూలి రేట్లు మాత్రమే ఇస్తామని అన్నదాతలు గద్దల కరుణాకర్, యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు.

ఈ సంవత్సరం 25 ఎకరాలలో మిర్చి పంట సాగు చేస్తున్నానని గద్దల కరుణాకర్ తెలిపాడు. 20 ఎకరాలలో మిర్చి 15 ఎకరాలలో పత్తి పంట సాగు చేన్తున్నానని యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ఎక్కడా కూలి రేట్లు పెంచకుండా బోనకల్లు లో కూలి రేట్లు ఎలా పెంచుతామని అన్నదాతలు స్పష్టం చేశారు. దీనితో రైతులుకు, కూలీలకు మధ్య చర్చలు ఏ విధంగా ముగుస్తాయో వేచి చూడాల్సిందే.

## సత్తుపల్లిలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలి..

### కాంగ్రెస్ నాయకులు మువ్వా, కొండూరు..



తల్లాడ, జులై 20 (ప్రజాపాలన న్యూస్): ఈనెల 22వ తేదీన సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వా విజయబాబు, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం తల్లాడలో ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి నివాసంలో జరిగిన కార్యకర్తలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అనుసరించే విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకటనారాయణ, బానోతు నరసింహారావు, గోవిందు శ్రీనివాసరావు, పొట్రు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్‌కు వినతిపత్రం



ఇబ్రహింపట్నం జూలై తేది 20 ప్రజాపాలన ప్రతినిధి :అఖిలభారత యాదవ మహాసభ మంచాల మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జి ఐలయ్య యాదవ్,వట్టి యాదయ్య యాదవ్,యూత్ అధ్యక్ష కార్యదర్శులు కసారమోని రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండో విడుత గొర్రెల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఓ కార్యాలయంలో సూపరిన్ డెంట్ జంగయ్య గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జేనిగే వెంకటేష్ యాదవ్, బూరుగు ఐలయ్య యాదవ్,సంకటి శ్రీశైలం,నర్సింహ,బైకని మహేందర్,ఆవుల ప్రశాంత్, యాదయ్య, మల్లయ్య, మహేందర్, పొలమోనీ విష్ణు యాదవ్, సురేష్,మంథని శివకుమార్ యాదవ్, జెనిగ సురేష్,మల్లేష్,శ్రీకాంత్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం నూతన మున్సిపల్ కమిషనర్‌గా రవీందర్ సాగర్



ఇబ్రహింపట్నం జూలై తేది 20 ప్రజాపాలన ప్రతినిధిఇబ్రహీంపట్నం నూతన మున్సిపల్ కమిషనర్‌గా రవీందర్ సాగర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై ఇబ్రహీంపట్నం కు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ట్రైనీ ఆర్డీఓగా,తహశీల్దారుగా, ఐ ఎండ్ పీఆర్ ,సచివాలయంలో, జిఏడీ క్యాబినెట్ లో,కమీషనర్ గా ఇలా వివిధ శాఖలలో బాధ్యతలు నిర్వహించిన అనుభవమున్న వ్యక్తి కమీషనర్ గా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కు రావడం సంతోషాదాయకమని పలువురు కొనియాడారు. ఇబ్రహీంపట్నం లో పనిచేసిన ఎం.డి యూసుఫ్ జీహెచ్ ఎంసి కి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కమీషనర్ రవీందర్ సాగర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్మన్, , వైస్ చైర్మన్, కౌన్సిలర్లు సిబ్బంది సహకరించాలని, అవినీతికి తావివ్వనని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్నసమస్యలను కమీషనర్ కు విన్నవించారు. అనంతరం పూల మొక్క ఇచ్చి శాలువాతో ఆత్మీయంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం పత్రికాసోదరులు కమీషనర్ రవీందర్ సాగర్ ను శాలువాతో సన్మానించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలం శ్వేతా బాలు,బర్ల మంగా జగదీష్, మున్సిపల్ సిబ్బంది,అశోక్, సాయికృష్ణారెడ్డి,ప్రణవ్ గౌడ్, సురేష్ ,కప్పాటి రాజు, కొంద్రు రాజు, శమంత, అటెండర్ గాలమ్మ, రాములు, పాత్రికేయులు చెరుకూరి మల్లేష్, వెంకటేష్, సంతోష్, సుదర్శన్, కుమార్,రాజు, సుదర్శన్, దశరథ్, సురేష్, నాగేష్,సాయికిరణ్,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న వసతి గృహాలు: ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ ఉబ్బటి హరికృష్ణ.



చేవెళ్ల జులై 20,(ప్రజాపాలన):గత మూడు రోజులుగా ఎడతెరిపిగా కురుస్తున్న వానలకు బాలుర బాలికల వసతి గృహాలు పరిస్థితి అధ్వానంగా మారాయని ఏబీవీపీ శంషాబాద్ విభాగం జిల్లా హాస్టల్ కన్వీనర్ ఉబ్బాటి హరికృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రం లో ని బాలుర మరియు బాలికల వసతి గృహాలను పరిశీలించారు.. అనంతరం వారు మాట్లాడుతూ వసతి గృహాల పరిస్థితి మునుపెన్నడు లేని విధంగా పరిస్థితి అధ్వాన్నంగా తయారైందిఅన్నారు.. కిటికీలు, తలుపులు కూడా సరిగ్గా లేక వర్షం నీరు హాస్టల్ గదుల లో కి రావటం వలన విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని, విద్యార్థుల కు నాణ్యమైన ఆహారం పెట్టడం లేదని , వారికి సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం కాకుండా వాటిని శుభ్రపరిచే పరిస్థితి కూడా ఇక్కడ కనిపించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రం నల్లాలు ఉన్నాయి కానీ అవి పని చేయవు అని ఇలా కనీస సౌకర్యాలు లేకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటరని..నాణ్యమైన ఆహారం ఎందుకు పెట్టడం లేదూ అని హాస్టల్ వార్డెన్ నీ అడిగితే విద్యార్థుల స్కాలర్ షిప్ రెనివల్ కాకుండా మంచి ఆహారం ఎలా పెట్టాలి అనడం యెంత నిర్లక్ష్య ధోరణి అని అన్నారు. ఈ సమస్య పై అధికారులు స్పందించి వార్డెన్ పై చర్య తీసుకోవడమే కాకుండా విద్యార్థుల కు కనీస సదుపాయాలు కల్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో బేగరి సతీష్, వంశీ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణులను అక్రమంగా హౌజ్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం:కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన డబుల్ బెడ్రూం హామీ లను తుంగలో తొక్కుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ మరోసారి గద్దెనెక్కాలని చూస్తున్న ముఖ్యమంత్రి తీరుకు నిరసనగా రాష్ట్ర బీజేపీ చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లపై బీజేపీ పోరుబాట నిరసన కార్యక్రమాన్ని భగ్నంచేసేందుకుగానూ బీజేపీ శ్రేణులను ముందస్తు హౌజ్ అరెస్టులు చేస్తున్నక్రమంలో భాగంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్ ను ముందస్తు హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు.

## చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల ప్రజలకు విజ్ఞప్తి

### భారీ వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి : సీఐ యాదయ్య గౌడ్



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సిఐ యాదయ్య గౌడ్ సూచించారు కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్లల్లోని ప్రజలు సురక్షిత నివాసాలకు మారాలన్నారు అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు దీంతోపాటు గ్రామ సమీపంలోని వాగులు చెరువు వద్దకు వెళ్ళరాదు అని అన్నారు పిల్లలు యువకులు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు ముఖ్యంగా విద్యుత్ స్తంభాల కి వైర్లని పట్టుకోరాదు వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ ఫార్మర్ తో మోటార్లతో జాగ్రత్త వహించాలి ఉధృతంగా ప్రవహించే వాగుల వద్దకు వెళ్ళకూడదు అదేవిధంగా ఇంటి పరిసరాలను ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి వర్షాల ప్రభావంతో కొత్తనీరు చేరుతుంది కాబట్టి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది పిల్లలు పెద్దలు వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలి అత్యవసరం ఉంటే తప్ప బయటకు వెళ్ళకూడదు

## ఖేడ్ లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా..: రోషన్ రెడ్డి చైర్మన్ ఎంబిఆర్ ఫౌండేషన్



హైదరాబాద్ 19 జులై ప్రజాపాలన: ఎంబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ్ ఖేడ్ లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మహారెడ్డి రోషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజల సహకారం తో గతంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉచిత సేవ లో బాగంగా ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నారాయణ్ ఖేడ్ లో నిర్వహిస్తున్నామన్నారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు గల డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతి యువకుల కోసం ఈ ఉచిత మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డ్, 10వ తరగతి మార్కుల జాబితా, 2పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు నారాయణ్ ఖేడ్ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతి యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాలు ఇతర వివరాల కొరకు సెల్ ఫోన్ నెంబర్ 76600 47687 ను సంప్రదించ వలసినదిగా తెలియజేశారు.

## మాల మహానాడు పల్నాడు జిల్లా అధ్యక్షులతో సమావేశం



హైదరాబాద్ 20జులై ప్రజాపాలన:పల్నాడు జిల్లా అధ్యక్షులు మరియు వినుకొండ నియోజకవర్గం కమిటీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్యను బేస్తవారం నాడు హైదరాబాద్ లో కలవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోమాలల పట్ల జరుగుతున్న అరాచకాలను జాతీయ అధ్యక్షులు చెన్నయ్య కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా , ప్రకాశం జిల్లా కమిటీలను బలోపేతం చేయాలని పలనాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మతోటి పౌలుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వినుకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొమ్మతోటి సుధాకర్ గౌరవ అధ్యక్షుడు బడుగు సాల్మన్ గారు మరి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు



బోనకల్ జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో స్థానిక సొసైటీ కాంప్లెక్స్ ఆవరణలో గురువారం ఉదయం 9 గంటలకు సిఐటియు ఆధ్వర్యంలో (కామన్ సర్వీస్ సెంటర్) హెల్త్ కేర్ ఖమ్మం వారి హెల్త్ క్యాంపు ని ప్రారంభించడం అయినది. ఈ హెల్త్ క్యాంపులో లేబర్ కార్డు కలిగి ఉండి 18 నుండి 60 సంవత్సరాలు మధ్య వయసు ఉన్నవారికి బిపి ,షుగర్, థైరాయిడ్, సి బి పి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్), క్యాన్సర్ దాదాపు 50 రకాల రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నారు. లేబర్ గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి) కోరారు. ఈ క్యాంపులో హెల్త్ కేర్ సి సి జి శ్రీనివాసరావు వారి టీం రోగులకు సేవలందిస్తున్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, భవన నిర్మాణ రంగం నాయకులు ఎస్.కె ఖాదర్ బాబా ( బుజ్జి) గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉప్పర శ్రీను, సిపిఎం నాయకులు గద్దె రామారావు, కరిశ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## గేమ్ ఛేంజింగ్ "ప్రాజెక్ట్ కే".. వరల్డ్ లో ఆర్మీ క్రేజీ లుక్




ప్రస్తుతం ఇండియన్ సినిమా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బిగ్గెస్ట్ ఈవెంట్ అందులోని మన తెలుగు సినిమా "ప్రాజెక్ట్ కే" తాలూకా ప్రెజెన్స్ కోసవే అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ భారీ సినిమా ఈవెంట్ కోసం చిత్ర ప్రధాన యూనిట్ అంతా హాజరు కాగా ఈ భారీ చిత్రంలోని పలు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ని అక్కడ రివీల్ చేస్తున్నారు. అయితే ఇది వరకే ప్రాజెక్ట్ కే స్క్రాచ్ నుంచి అన్నట్టుగా ఈ సినిమాలో సైన్యం కి సంబంధించి పలు స్కెచ్ లు సెట్ వర్క్స్ ని మేకర్స్ ని రివీల్ చేయగా ఇప్పుడు యూఎస్ లో తమ యూనిట్ యూఎస్ లో కామిక్ కాన్ ఎసెంట్ దగ్గర అయితే ప్రాజెక్ట్ కే వరల్డ్ లో ఉండే తమ ఆర్మీ తాలూకా లుక్ ని అయితే అక్కడ రివీల్ చేశారు. తన సినిమాకి వెల్కమ్ చెప్తూ వారి సూట్ లో కనిపిస్తుండగా ఇది కేజ్రీగా ఉందని చెప్పాలి. వీటితో డెఫినెట్ గా దర్శకుడు నాగశ్విన్ అయితే ఒక గేమ్ ఛేంజింగ్ సినిమా చేస్తున్నాడని అర్ధం అవుతుంది. అలాగే ఇదొక లార్జర్ థన్ లైఫ్ సినిమా అని ఖచ్చితంగా చెప్పేలా ఉందని చెప్పాలి. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్ గ్లింప్స్ ఎలా ఉంటుందో చూడాలి.

## ప్రభాస్ "ప్రాజెక్ట్ కే" ఒరిజినల్ ఫస్ట్ లుక్ వైరల్..?




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దీపికా పదుకోన్ దిశా పటాని అలాగే దిశా పటాని ఇంకా దిగ్గజ నటులు అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్ లు నటిస్తున్న చారిత్రాత్మక చిత్రమే "ప్రాజెక్ట్ కే". ఇప్పుడు అంతకంతకూ అంచనాలు పెంచుకుంటున్న ఈ భారీ సినిమా ఇప్పుడు కామిక్ కాన్ ఈవెంట్ లో అయితే ఉంది. ఇక అక్కడ నుంచే మేకర్స్ నిన్న ప్రభాస్ అవైటెడ్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని అయితే రిలీజ్ చేయగా ఒక్కసారిగా అందరికీ షాక్ అని చెప్పాలి. అయితే ఈ పోస్టర్ కొంచెం ఎడిటింగ్ తేడా ఉందని టాక్ వచ్చింది. కానీ ఇందులో ప్రభాస్ ని ప్రెజెంట్ చేసిన విధానం నెక్స్ట్ లెవెల్ అని దర్శకుడు నాగశ్విన్ పై మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ పోస్టర్ విషయంలో నిన్న అంతా కాస్త మిక్స్ రెస్పాన్స్ రాగా ఇప్పుడు అయితే మరో ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు వైరల్ గా మారింది. ఇది దానికంటే బెటర్ గా ఉందని చెప్పాలి. హెవీ ఎడిటింగ్ లేకుండా పర్ఫెక్ట్ గా ఇది ఉంది. దీనితో ప్రభాస్ ఫ్యాన్స్ ఇది కూడా షేర్ చేసుకుంటున్నారు. ఇక ఈ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే వైజయంతి నిర్మాణ సంస్థ భారీ వ్యయంతో ఈ సినిమాని నిర్మాణం వహించారు.

## పవన్ 'బ్రో' ఫ్యాన్స్ కి ఊరట కలిగించే విషయం




పవన్ తో ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది. మెగా ఫ్యాన్స్ తో పాటు తెలుగు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'బ్రో'. ఈ సినిమా పై ఉన్న అంచనాల నేపథ్యం లో అన్ని ఏరియాల్లో కూడా భారీ ఎత్తున విడుదల కాబోతుంది. వచ్చే వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మెల్లగా సాగుతున్నాయి. పవన్ తో ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా కోసం పవన్ చాలా తక్కువ రోజులు పని చేశాడు. దాంతో సినిమా లో పవన్ పాత్ర చాలా తక్కువ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. వినోదయ్య సీతమ్ సినిమా లో దేవుడి పాత్ర నిడివి చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ సినిమా లో పవన్ పాత్ర నిడివి చాలా తక్కువగా ఉండి ఉండవచ్చు అని చాలా మంది అనుకుంటున్నారు. పవన్ సినిమా అంటూ అంచనాలు పెంచుకున్న బ్రో సినిమా లో ఆయన కనీసం గంట కూడా లేకుంటే ఎలా అంటూ కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరు 40 నుంచి 50 నిమిషాలు అంటూ ప్రచారం చేస్తున్నారు. పవన్ స్క్రీన్ ప్రజెన్స్... రన్ టైం పై సాయి ధరమ్ తేజ్ తాజా ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చాడు. సినిమా ప్రారంభం అయిన 15 నిమిషాల తర్వాత పవన్ కళ్యాణ్ గారు ఎంట్రీ ఇస్తారు. అప్పటి నుండి చివరి వరకు పవన్ కళ్యాణ్ గారు కనిపిస్తూనే ఉంటారు. మొత్తంగా సినిమాలో 110 నిమిషాలు కనిపిస్తూనే ఉంటారు. ఆయన లేని సననివేశాలు ఉండవు. ప్రతి సన్ని వేశం లో కూడా ఆయన ఉంటారు. నాతో ఆయన అన్ని సన్నివేశాల్లో కనిపిస్తారని తేజ్ చెప్పుకొచ్చాడు. మనిషి చావు.. పుట్టుక గురించి ఆసక్తికర విషయాలు చెప్పే దేవుడి పాత్ర లో పవన్ కళ్యాణ్ కనిపించబోతు న్నాడు. ఈ సినిమాలో కేతిక శర్మ సాయి ధరమ్ తేజ్ కు జోడీగా కనిపించబోతుంది. ఇక వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుంది. ఇద్దరు హీరోల తో కూడా ప్రియా ప్రకాష్ వారియర్ కి కాంబో సన్నివేశాలు ఉన్నాయట. ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న బ్రో సినిమా ను సముద్ర ఖని దర్శకత్వంలో పీపుల్స్ మీడియా బ్యానర్ లో నిర్మించిన విషయం తెల్సిందే.

## నాని గేమ్ ప్లాన్ ఛేంజ్..



నేచురల్ స్టార్ నాని హీరోగా వచ్చిన 'దసరా' పాజిటివ్ రెస్పాన్స్ ను దక్కించుకుంది. పాన్ ఇండియా రేంజ్ లో భారీ రేంజ్ విజయాన్ని సొంతం చేసుకుంటుందని.. ఓ కాంతార.. ఓ కేజీఎఫ్ మాదిరిగా ఏడాది అంతా కూడా గుర్తుంచుకునే విధంగా దసరా ఉంటుందని యూనిట్ సభ్యులు చాలా ప్రచారం చేశారు. కానీ చివరకు నిరాశే మిగిలింది. దసరా ఫలితంపై పెద్దగా పట్టింపు లేకుండా నాని వెంటనే తన తదుపరి సినిమా ను శౌర్యువ్ దర్శకత్వంలో మొదలు పెట్టాడు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమాకు ఇటీవలే 'హాయ్ నాన్న' అనే టైటిల్ ను కన్ఫర్మ్ చేశాడు. దసరా సినిమా తో పోల్చితే హాయ్ నాన్న సినిమాలో నాని పాత్ర చాలా సాఫ్ట్ గా ఉండబోతున్నట్లు తాజాగా విడుదలైన టీజర్ ను చూస్తే అర్థం అవుతుంది. హాయ్ నాన్న తర్వాత నాని చేయబోతున్న సినిమా ఇప్పటికే కన్ఫర్మ్ అయింది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఒక సినిమాను ప్లాన్ చేశారు. స్క్రిప్ట్ వర్క్ కూడా దాదాపుగా పూర్తి అయిందని.. హాయ్ నాన్న విడుదలకు ముందే ఈ సినిమా ప్రారంభం అవ్వబోతుంది అనుకుంటూ ఉండగా నాని ప్లాన్ ఛేంజ్ చేసుకున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. హాయ్ నాన్న సినిమా తర్వాత వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో కాకుండా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వీరి కాంబోలో వచ్చిన దసరా సినిమా కమర్షియల్ గా భారీ విజయాన్ని సొంతం చేసుకోకున్నా కూడా విమర్శకుల ప్రశంసలు పొందింది. అంతే కాకుండా శ్రీకాంత్ ఓదెలపై నానికి చాలా నమ్మకంను కలిగించింది. అందుకే మరోసారి శ్రీకాంత్ ఓదెలతో కలిసి తెలంగాణ నేపథ్యంలోని కథతో నాని సినిమాను చేసేందుకు సిద్ధం అయ్యాడు. హాయ్ నాన్న సినిమా లో నాని చాలా సాఫ్ట్ గా కనిపించబోతున్నాడు.. ఆ తర్వాత శ్రీకాంత్ ఓదెల తో చేయబోతున్న సినిమా లో మళ్లీ దసరా సినిమాలో మాదిరిగా చాలా రఫ్ గా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమాను చేసేందుకు సిద్ధం అయిన నేపథ్యంలో దర్శకుడు వివేక్ ఆత్రేయ తన హిట్ మూవీ బ్రోచేవారెవరురా సినిమాకు సీక్వెల్ ను రూపొందించే పనిలో పడ్డాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ రెండు సినిమాల గురించి అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

## టైటానిక్ దర్శకుడు కామెరూన్ మరో విషాద కథతో.. టైటాన్ సబ్ మెర్సిబుల్ డిజాస్టర్



టైటాన్ సబ్ మెర్సిబుల్ డిజాస్టర్ కు సంబంధించిన కథాంశంతో 'ఓషన్ గేట్' అనే చిత్రాన్ని రూపొందిస్తుండగా.. ఈ చిత్రంలో టైటానిక్ దర్శకుడు జేమ్స్ కామెరాన్ ప్రమేయం గురించి ఊహాగానాలు సాగుతున్నాయి. జూన్ 22న టైటానిక్ శిథిలాల ప్రదేశాన్ని అన్వేషించడానికి వెళ్ళి తప్పిపోయిన సబ్ మెర్సిబుల్ కోసం అన్వేషణ సముద్రపు అడుగుభాగంలో సబ్ మెర్సిబుల్ కి సంబంధించిన శిథిలాలను చివరికి కనుగొన్నారు. పరిశోధనల్లో టైటాన్ పేలిపోవడంతో ప్రమాదం జరిగిందని కథనాలొచ్చాయి. ఓషన్ గేట్ సీఈఓ స్టాక్ టన్ రష్... బ్రిటీష్ పాకిస్థానీ బిలియనీర్ షాజాదా దావూద్ అతని కుమారుడు సులేమాన్ దావూద్... బ్రిటీష్ బిలియనీర్ హమీష్ హార్డింగ్ ... టైటానిక్ నిపుణుడు పాల్-హెన్రీ నార్గోలెట్ సబ్ మెర్సిబుల్ లో ప్రయాణించి మరణించిన వారిలో ఉన్నారు. సంఘటన తర్వాత కోస్ట్ గార్డ్ శిథిలాల అన్వేషణలో మానవ అవశేషాలను వెలికితీసినట్లు కథనాలొచ్చాయి. శిథిలాల నుండి జాగ్రత్తగా వెలికితీసిన ఈ అవశేషాలు తదుపరి విశ్లేషణ పరీక్షల కోసం మెరైన్ బోర్డ్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కి బదిలీ చేయబడ్డాయి. ఓషన్ గేట్ చలనచిత్రం చుట్టూ ఉన్న పుకార్లను జేమ్స్ కామెరాన్ దృఢంగా ఖండించినందున టైటాన్ సబ్ మెర్సిబుల్ విపత్తుపై కొనసాగుతున్న పరిశోధన సంబంధిత శిథిలాల పునరుద్ధరణ ప్రయత్నాలపై అభిమానుల దృష్టి మరలింది. కామెరూన్ కెరీర్ లోనే చాలా స్పెషల్ సినిమా. ప్రమాదానికి గురై మునిగిపోతున్న ఓడలో హృద్యమైన ప్రేమకథతో టైటానిక్ సినిమాని రూపొందించారు. ప్రేమకథా చిత్రాల్లోనే ప్రత్యేకమైన సినిమాగా టైటానిక్ ఎన్నటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. ఇక టైటానిక్ సినిమా తీసే క్రమంలో టైటానిక్ ప్రమాదానికి గురైన చోటును సందర్శించిన కామెరూన్ నీటి అడుగున శిథిలాలను కూడా వీక్షించారు. అందుకే టైటాన్ సబ్ మెర్సిబుల్ మిస్సింగ్ సమయంలో కామెరూన్ ఈ కథపై దృష్టి సారించి ఉంటారని సహజంగానే అందరూ గెస్ చేసారు. కానీ ఆ గెస్ నిజం కాదని కామెరూన్ స్వయంగా క్లారిటీనిచ్చారు.

## ఓటీటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన లేటెస్ట్ సాలిడ్ హారర్ థ్రిల్లర్.!




లేటెస్ట్ గా మన టాలీవుడ్ సినిమా దగ్గర నుంచి వచ్చిన ఇంట్రెస్టింగ్ హారర్ థ్రిల్లర్ డ్రామా "అస్విన్స్". యువ నటీనటులు వసంత్ రవి, మురళీ ధరన్ అలాగే విమలా రామన్ తదితరులు నటించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడవే కాకుండా తెలుగులో అయితే ఆడియెన్స్ కి ఒక డిఫరెంట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియెన్స్ ని అయితే అందించింది. అయితే ఈ చిత్రాన్ని థియేటర్స్ లో చాలా మంది మిస్ అయ్యారు. దీనితో ఓటిటి వెర్షన్ కోసం అయితే ఎదురు చూడగా వారికి ఫైనల్ గా ఓ గుడ్ న్యూస్ అయితే వచ్చింది అని చెప్పాలి. మరి ఈ చిత్రం ఓటిటి స్ట్రీమింగ్ హక్కులు అయితే దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు తీసుకోగా అందులో ఈ చిత్రం ఈరోజు జూలై 20 నుంచి అయితే అందుబాటులోకి వచ్చేసింది. మరి ఈ చిత్రాన్ని అయితే ఇపుడు వీక్షించవచ్చు. ఇక ఈ చిత్రాన్ని తరుణ్ తేజ దర్శకత్వం వహించగా సాలిడ్ సౌండ్ డిజైన్ తో అయితే ఈ చిత్రం వచ్చింది. మరి మంచి సౌండ్ సిస్టం లో ఈ చిత్రాన్ని చూస్తే మరింత థ్రిల్ అవ్వొచ్చు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989